


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


## అధికారులు తెచ్చిపెట్టిన తాగునీటి ఎద్దడి




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 73 | శుక్రవారం 13 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3





# నీటి వినియోగంలో జాగ్రతలు ముఖ్యం

**భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి**

**రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చే యత్నం**

**జగన్ హయాంలో పెట్టుబడిదారుల పరార్**

**జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు**

**సంపద సృష్టిస్తేనే మెరుగైన సమాజం సాధ్యం**

**రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు**

నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్-సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య-నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను

# ఆనాడు ఒక్కడినే..

# ఈనాడు కోట్లాదమందికి అండ

నల్లకాలువ సాక్షిగా ఇచ్చిన హామీ మేరకు పార్టీ స్థాపన కోట్లాది మంది ప్రజల గుండెల్లో నిండుగా ఉంది - పార్టీ ఆవిర్భావ వేడుకల్లో వైఎస్ జగన్



## ఇఫ్తార్ విందులు సరే... రంజాన్ తోఫా ఏది?:



**రంజాన్ తోఫా ఇవ్వకుండా ఇఫ్తార్ విందులు ఎందుకని ప్రభుత్వానికి ప్రశ్న**

**చంద్రబాబు మోదీకి, బీజేపీకి భయపడుతున్నారని ఆరోపణ**

**మైనారిటీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వానిది బూటకమని విమర్శ**

**వెంటనే పేద ముస్లింలకు తోఫా పంపిణీ చేయాలని డిమాండ్**

## గ్యాస్ కొరతపై విపక్షాల ఆందోళన

**పార్లమెంటు నుంచి బయటకు చేరిన నిరసనలు**

**మకరద్వారం ముందు విపక్ష ఎంపిల నిరసన ప్రదర్శన**

'మోదీ-ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలుగురువారంపార్లమెంటు ఎదుట ఆందోళన




## కవిత ఇంటికి సీబీఐ

**ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం**

**16వ తేదీన విచారణకు హాజరు కావాలంటూ సమన్లు ఇచ్చిన సీబీఐ**

**దీనిపై తన లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నానన్న కవిత**



## ఏపీ రైతులకు ఉగాది కానుక... రేపే అన్నదాత సుఖీభవ 3.0 సాయం



**అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు శుక్రవారం విడుదల**

**46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,000 చొప్పున జమ**

**కృష్ణా జిల్లా సూరంపల్లిలో నిధులు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు**

**ఏడాదికి రూ.20 వేల హామీ పూర్తి చేసిన కూటమి ప్రభుత్వం**

ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం రైతన్నలకు 'అన్నదాత సుఖీభవ' నిధులు జమ చేయనుంది. 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 3.0'లో భాగంగా రైతులకు రేపు (మార్చి 13) ఆర్థిక సాయాన్ని విడుదల చేయనుంది. మూడవ విడతగా 46.85 లక్షల మందికి కేంద్ర, రాష్ట్ర వాటా కలిపి ఒక్కో రైతు అకౌంట్‌లో రూ.6,000 జమ చేయనుంది. మూడో విడతగా రూ.2,676 కోట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నాయి. ఇందులో రాష్ట్ర వాటా రూ.1,874 కోట్లు. ఇప్పటికే రెండు విడతల కలిపి రూ.14 వేలను ప్రభుత్వం అందించింది.



# ఆలయాల్లో జంతుబలులు

**ఆలయాల్లో జంతుబలిపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం**

**విచారణకు స్వీకరించిన సుప్రీం.. కేంద్రానికి నోటీసులు**

**ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ పిటిషన్‌లో వాదన**

**నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని సుప్రీం ఆదేశం**

దేశవ్యాప్తంగా దేవాలయాల్లో జరిగే జంతుబలిని అరికట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ మేరకు కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా దీనిపై స్పందన తెలియజేయాలని ఆదేశించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. న్యాయవాది శ్రుతి బిస్త్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు.

# ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది:




**దేశానికి ఇంధన సంక్షోభం ముంచుకొస్తోందని రాహుల్ గాంధీ హెచ్చరిక**

**గ్యాస్, పెట్రోల్, ఎల్పీజీ సరఫరాలో తీవ్ర సమస్యలు తప్పవని ఆందోళన**

**ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాలే ఈ పరిస్థితికి కారణమని విమర్శ**

**ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సూచన**

**ఈ అంశంపై మాట్లాడేందుకు లోక్‌సభలో అనుమతి నిరాకరించారని వెల్లడి**

## క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఎజత్‌తో లోకేశ్ భేటీ

**విశాఖలో సంస్థ ఏర్పాటుపై చర్చలు**

**విశాఖ టిడిపి ఆఫీస్‌లో లోకేశ్ ప్రజాదర్బార్**



క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవో ఐమాన్ ఎజత్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖలో క్యాప్ జెమినీ సంస్థ ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటికే మధురవాడ ఐటీ పార్కుల్ హిల్-1పై 20 ఎకరాల భూమిని ఈ సంస్థ కోసం పరిశీలించారు.

## డిఫెన్స్ రంగంలో సరికొత్త అధ్యాయం

**జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు**

**శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్**

**తొలిదశలో 45కోట్ల పెట్టుబడులు..750మందికి ఉపాధి**

**ప్రాజెక్టుకు శంకుస్థాపనపై మంత్రి నారాయణ హర్షం**



# నీటి వినియోగంలో జాగ్రత్తలు ముఖ్యం

ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైకాపా హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమేనని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ పథకాల లబ్దిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశించారు.

**సంక్షేమ పథకాల పారదర్శకతతో అమలుకు, ఓనర్‌షిప్ తీసుకునేందుకు సంక్షేమ లేఖలు**

ఇవ్వాలని నిర్ణయించారు. పెట్టుబడుల గురించి ఆలోచించినట్లే... పేదల గురించి ఆలోచించాలని సూచించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. లబ్దిదారులకు ప్రతీ నెలా ఏం లబ్ది కలిగిందో తెలియజేయాలని సూచించారు. ఏ కుటుంబానికి ఏం లబ్ది కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలిండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటివి లబ్దిదారులకు తెలియాలని సూచించారు. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్దిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారన్నారు. మార్చి 9వ తేదీ నాటికి ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారని.. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయంబర్స్ చేసిందని వివరించారు. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవలను వినియోగించుకుని పీ4తో సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నాక్యాంటీన్ల ద్వారా 7.5 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగామని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీ, ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నామని అన్నారు. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని తెలిపారు. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. సంక్షేమ పథకాలు పేదలందరికీ అందించడమే లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలని మార్గనిర్దేశర చేశారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రతీ ఒక్కరికీ ఇంటిస్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తామని... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సాలిడ్, లిక్విడ్ మేనేజ్‌మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ఎ÷-లాంట్లకు తరలించాలని ఆదేశించారు. తడి వ్యర్థాలను కంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలని సూచించారు. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గా÷-డ్గ÷న్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలని సూచించారు. వీబీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారని అన్నారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదని... దీనికి అనుగుణంగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.

# ఆనాడు ఒక్కడినే..
# ఈనాడు కోట్లాదమందికి అండ

పార్టీ స్థాపన సమయంలో తాను ఒక్కడినే ఉన్నానని, కానీ ఇప్పుడు కోట్లాది మంది ప్రజల ఆశీర్వాదంతో వైసీపీ ఒక పెద్ద శక్తిగా ఎదిగిందని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ చెప్పారు. నల్లకాల్వలో ఇచ్చిన మాటే పార్టీ ఆవిర్భావానికి ప్రధాన కారణమైంది. ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశ, దిశను మార్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. 2011 మార్చి 12న స్థాపించబడిన వైసీపీ.. ఇప్పుడు 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి మరణం తర్వాత ఆయన ఆశయాలను కొనసాగిస్తానని, ఆయన మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తానని జగన్ నల్లకాల్వలో ఇచ్చిన మాట ఆ పార్టీ స్థాపనకు పునాది వేసింది. ఓదార్పు యాత్రకు కాంగ్రెస్ పార్టీ అడ్డు చెప్పడంతో.. ఇచ్చిన మాట కోసం ఆ పార్టీని వదిలి, వైయస్సార్సీపీని జగన్ స్థాపించారు. 'అప్పట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, కేంద్రంలో నూ అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి భయం లేకుండా ప్రజల కోసం పోరాటం చేశా. మొదటి నుంచీ ప్రజలు, దేవుడ్నే నమ్ముకుని ముందుకు సాగా. వైసీపీ ఆవిర్భావం తర్వాత దేశ రాజకీయాల్లో కూడా మార్పులు కనిపించాయి. వైసీపీ కార్యకర్తలు ఎప్పుడూ గర్వంగా కాలర్ ఎగరేసేలా పార్టీ నిలుస్తుంది. ఈ పార్టీ కొన్ని కోట్ల మంది ప్రజలదని అన్నారు. అందరి ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా పార్టీ నిలిచింది. పార్టీ లోపల ఎప్పుడూ విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేస్తాం. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. వైసీపీని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ తెలిపారు. ఈరోజు మరొక్కసారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైయస్సార్‌ను అభిమానించే ప్రతి గుండెకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఇంకా వైయస్సార్‌ను ప్రేమించే ప్రతి గుండె, ఏ రాష్ట్రంలో ఉన్నా, ఆ ప్రతి గుండెకు ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ వైఎస్ జగన్ ప్రసంగాన్ని ముగించారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కేంద్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. వైయస్సార్ చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులర్పించిన వైఎస్ జగన్, ఆ తర్వాత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు.

# డిఫెన్స్ రంగంలో సరికొత్త అధ్యాయం

ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు రక్షణ , తయారీ రంగాల్లోనూ ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో నెల్లూరు జిల్లాలో ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న అటానమస్ మారిటైం షిప్ యార్డుకు

రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి అటానమస్ మారిటైం షిప్ యార్డు కావడం విశేషం. ఈ ప్రాజెక్టు ద్వారా రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక నౌకల నిర్మాణం ఇక్కడ జరగనుంది. సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీంతో స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ది జరుగుతుందని చెప్పారు. మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. సుదీర్ఘ సముద్ర తీరం ఉండటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైమ్ షిప్‌యార్డును సాగర్ డిఫెన్స్ అభివృద్ధి చేయనుంది. మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 750 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ముంబయి కేంద్రంగా పనిచేసే సాగర్ డిఫెన్స్ సంస్థ.. అన్‌మాన్డ్ మెరైన్ సర్ఫేస్ వెహికల్స్ రంగంలోనూ పనిచేస్తోంది. ఇప్పటికే దేశ నౌకాదళం, ఐడెక్స్ (ఐడీఈఎక్స్), ఇతర భద్రతా సంస్థలతో పని చేస్తోంది. ఇక్కడ ఇంటెలిజెన్స్ మారిటైం సిస్టమ్స్, సెన్సార్లు, కమాండ్ కంట్రోల్ టెక్నాలజీలను అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తులో ఆధునిక నౌకా దళ కార్యకలాపాలకు ఈ షిప్‌యార్డు కీలకం కానుంది. మానవరహిత నౌకలు , అత్యాధునిక సాంకేతికతతో కూడిన యుద్ధ నౌకల తయారీకి ఈ కేంద్రం చిరునామాగా మారబోతోంది. ఏపీని కేవలం ఐటీ రంగంలోనే కాకుండా.. తయారీ, రక్షణ రంగాల్లో కూడా దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి.. ప్రపంచ స్థాయి నౌకల తయారీని ఇక్కడి నుంచే ప్రారంభించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. జువ్వలదిన్నె పోర్ట్ ఆధారంగా ఈ ప్రాంతం రానున్న రోజుల్లో భారీ పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందనుంది. నెల్లూరు జిల్లాలో సాగర్ డిఫెన్స్ అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేయడం గర్వకారణమని మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే మొదటి కేంద్రంగా రూపుదిద్దుకోబోతున్న ఈ ప్రాజెక్టు భారతదేశ స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుందని పేర్కొన్నారు. గురువారం నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు సముద్ర సాంకేతికతలో నూతన ఆవిష్కరణలకు దారి తీస్తూ, మత్స్యకార రంగం, పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఊతమివ్వనుందని తెలిపారు. తీర ప్రాంత పర్యవేక్షణ, భద్రత, రక్షణ సిద్ధతను మరింత బలపరచడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందని చెప్పుకొచ్చారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెకు తీసుకురావటంలో కృషి చేసిన మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు.

# న్యాయవ్యవస్థలో అవినీతి రచయితలు

జాతీయ విద్యా పరిశోధనా శిక్షణ మండలి ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకంలో 'న్యాయ వ్యవస్థలో అవినీతి' పాఠ్యాంశాన్ని చేర్చేందుకు కారకులైన వారిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ ముగ్గురు నిపుణులతో ఇకపై ఎలాంటి సంబంధాలు కొనసాగించొద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. న్యాయ వ్యవస్థలో నెలకొన్న అవినీతి గురించి వివాదాస్పద అంశంగా పాఠ్యపుస్తకంలో చేర్చడంపై ఎన్‌సీఈఆర్‌టీ.. సర్వోన్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పడంతో పాటు ఆ పుస్తకాన్ని ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ వివాదాస్పద పాఠ్యాంశాన్ని ప్రొ.మైఖేల్ డానినో సహా టెక్స్ట్‌బుక్ డెవలప్‌మెంట్ టీమ్ సభ్యులు సుపర్ణ దివాకర్, అలోక్ ప్రసన్న కుమార్‌లు రూపొందించారని ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. 'ప్రొ.మైఖేల్ డానినో, ఆయన సహచరులు సుపర్ణ దివాకర్, అలోక్ ప్రసన్న కుమార్‌లకు భారత న్యాయవ్యవస్థను గురించిన సరైన పరిజ్ఞానం లేకుండా ఉండాలి, లేదా విద్యార్థుల ముందు న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దిగజార్చేందుకు వాళ్లు ఉద్దేశపూర్వకంగానే వాస్తవాలను వక్రీకరించి తప్పుగానైనా చూపించి ఉండాలి' అని పేర్కొంది. ఇకపై రాబోయే తరం విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాల రూపకల్పన ప్రక్రియలో ఆ ముగ్గురి ప్రమేయం ఉండకూడదని, వారిని తక్షణమే పక్కనపెట్టాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వ నిధులతో పూర్తిగా లేదా పాక్షికంగా సంబంధమున్న ఎలాంటి బాధ్యతలనూ అప్పగించకూడదని తేల్చి చెప్పింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయవ్యవస్థ గురించి విద్యార్థులకు బోధించడం మంచి విషయమే అయినప్పటికీ.. సంబంధిత పాఠ్య ప్రణాళిక తయారీలో కనీసం ఒక్క న్యాయ నిపుణుడికీ అవకాశం కల్పించకపోవడం తమకు అసంతృప్తి కలిగిస్తోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్‌ఈసీఆర్‌టీ లీగల్ స్టడీస్‌కు సంబంధించి పాఠ్యప్రణాళిక రూపకల్పనలో న్యాయ రంగానికి చెందిన నిపుణులతో వారం రోజుల్లోగా ఓ కమిటీని ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కమిటీలో మాజీ సీనియర్ న్యాయమూర్తి, ఓ ప్రసిద్ధ న్యాయవాది సహా ప్రముఖ విద్యావేత్త ఒకరుంటే బాగుంటుందని అభిప్రాయపడింది. వీరు నేషనల్ జ్యుడీషియల్ అకాడమీతో సంబంధం ఉన్నవారైతే మరింత మంచి విషయాన్ని పొందుపరిచేందుకు అవకాశముంటుందని తెలిపింది. వివాదాస్పద ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య పుస్తకాన్ని పూర్తిగా నిషేధిస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఫిబ్రవరి 26న తీర్పు వెలువరించగా.. దానిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగినట్లు ధర్మాసనం గుర్తుచేసింది. ఈ ప్రచారం వెనుక ఉన్న సామాజిక మాధ్యమ వేదికలు, వ్యక్తుల వివరాలను తమకు అందజేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ ఇష్టానురీతిన వ్యాఖ్యలు చేసేవారి విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేసింది.

# ఏపీ రైతులకు ఉగాది కానుక...
# రేపే అన్నదాత సుఖీభవ 3.0 సాయం

ఒక్కో రైతు కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందిస్తామని కూటమి ఎన్నికల వేళ సూపర్ -6 హామీల్లో పేర్కొంది. కేంద్రం పీఎం కిసాన్ కింద రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 కలిపి మూడు విడతల్లో ప్రతీ రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు 2025 ఆగస్ట్ 2న మొదటి విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,174 కోట్లు, నవంబర్ 19న రెండవ విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,135 కోట్లు కలిపి రూ.6,309 కోట్లు రైతులకు అందించింది. రేపు మూడో విడతలో రూ.6 వేల చొప్పున 46.85 లక్షల మందికి రూ.2,676 కోట్లు ఇవ్వనుంది. ఒక్క ఏడాదిలోనే రైతు సోదరులకు కూటమి ప్రభుత్వం రూ.8,985 కోట్లు అందించినట్లు అవుతుంది. ఇందులో రాష్ట్ర వాటా రూ.6,560 కోట్లు కాగా, కేంద్రం వాటా రూ.2,425 కోట్లు.

**సూరంపల్లి నుంచి నిధులు విడుదల చేయనున్న సీఎం** అన్నదాత సుఖీభవ 3.0 నిధులు విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొననున్నారు. కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, సూరంపల్లిలో శుక్రవారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.20 గంటలకు సీఎం సూరంపల్లికి చేరుకుంటారు. 4.25 గంటల నుంచి 4.55 గంటల వరకు రైతు సోదరులతో ముఖాముఖి అవుతారు. 5.00 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తారు

# ఇది ప్రారంభం మాత్రమే...
# గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల విషయంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే మేల్కొని, తగిన ఏర్పాట్లు చేయాలని గురువారం డిమాండ్ చేశారు. పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశంలో నెలకొన్న గ్యాస్, ఎల్పీజీ పరిస్థితిపై సభలో మాట్లాడేందుకు తాను ప్రయత్నించగా, తనకు అనుమతి లభించలేదని తెలిపారు. "సాధారణంగా సభలో మాట్లాడటానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్త విధానం మొదలైనట్లుంది. నేను మాట్లాడాలనుకున్న అంశంపై ముందు మంత్రి నిర్ణయిస్తారు, ఆ తర్వాతే నేను మాట్లాడాలి. మళ్ళీ ఆ తర్వాత మంత్రి స్పందిస్తారు. ఈ కొత్త పద్ధతి ఆశ్చర్యంగా ఉంది" అంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో గ్యాస్, పెట్రోల్, అన్ని రకాల ఇంధనాలు పెద్ద సమస్యగా మారనున్నాయి. ఎందుకంటే మన ఇంధన భద్రత దెబ్బతింది. ప్రభుత్వ లోపభూయిష్ట విదేశాంగ విధానం ఈ సమస్యను సృష్టించింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ మేల్కొని సన్నాహాలు ప్రారంభించాలి. లేకపోతే కోట్లాది మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు" అని స్పష్టం చేశారు. ఈ సమస్య కేవలం ఇరాన్ వంటి దేశాలు ఇంధన సరఫరాను అనుమతిస్తాయా లేదా అనేదాని కంటే చాలా పెద్దదని రాహుల్ అన్నారు. "మనం ఒక అస్థిరమైన కాలంలోకి అడుగుపెడుతున్నాం. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మన ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని తెలిపారు. తాను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదని, రాబోయే పెను ప్రమాదం గురించి కేవలం హెచ్చరిస్తున్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. "ఇది రాజకీయ ప్రకటన కాదు. నా కళ్లకు ఓ పెద్ద సమస్య కనిపిస్తోంది. ప్రపంచం మారుతోంది, దాని నిర్మాణం కూడా మారుతోంది. కాబట్టి మనం కూడా మన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. స్పష్టతతో పనిచేయకపోతే, మారుతున్న ప్రపంచంలో భారత్‌ను 'కేంద్రంగా' నిలపకపోతే సమస్యలు తప్పవు" అని ఆయన పేర్కొన్నారు.

# ఆలయాల్లో జంతుబలులు

మతపరమైన ఆచారాల పేరుతో ఆలయాల్లో జంతువులను బలివ్వడాన్ని అధికారులు నిరోధించడంలో విఫలమవుతున్నారని పిటిషన్‌లో ఆరోపించారు. జంతుబలి అనేది భారతీయ తాత్విక సంప్రదాయాలు, చట్టాల్లో పొందుపరిచిన కరుణ, అహింస సూత్రాలకు విరుద్ధమని పిటిషనర్ వాదించారు. దుర్గామాత, కాళికామాత వంటి దేవతలను పూజించే క్రమంలో 'బలిదానం' హిందూ ఆచారాల్లో చారిత్రాత్మకంగా ఉందని, అయితే ఆధునిక రాజ్యాంగ విలువలకు, జంతు సంరక్షణ చట్టాలకు ఇది పొంతన లేకుండా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతి పౌరుడు జీవుల పట్ల కరుణ కలిగి ఉండాలనే ప్రాథమిక విధిని రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ(జీ) గుర్తుచేస్తోందని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని జంతువుల పట్ల క్రూరత్వానికి సంబంధించిన నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో, ఆలయాల్లో జంతుబలిని నిషేధించేలా అధికారులను ఆదేశించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు.

## కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం జరిగింది. ఓ వివాహ వేడుకలో నిందితుడు ఆయనపై కాల్పులకు పాల్పడేందుకు ప్రయత్నించాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమవడంతో.. ఫరూక్ సురక్షితంగా బయటపడ్డారు. 20 ఏళ్లుగా తాను ఫరూక్‌ను చంపాలనుకుంటున్నానని నిందితుడు పోలీసులతో పేర్కొన్నాడు. బుధవారం జమ్మూ శివార్లలోని హోటల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు. ఆయనతో పాటు జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ చౌదరీ కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్‌పై పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అక్కడ ఉన్నవారు వెంటనే అతడిని పట్టుకొని చితకబాదారు. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిందితుడు జమ్మూకి చెందిన 63 ఏళ్ల కమల్‌సింగ్ జమ్వాల్‌గా పోలీసులు గుర్తించారు.

# ఇఫ్తార్ విందులు సరే...
# రంజాన్ తోఫా ఏది?:

ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులు బాగానే ఉన్నాయని, కానీ పేద ముస్లింలకు ఇస్తానన్న 'రంజాన్ తోఫా' సంగతేంటని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు అమలు చేయడం లేదని ఆమె నిలదీశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ప్రభుత్వానికి, 12 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ఇవ్వడానికి అవసరమైన రూ.65 కోట్లు బరువయ్యాయా?" అని విమర్శించారు. గతంలో తోఫా ఇవ్వనందుకు జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పారని, ఇప్పుడు మీకు ఎలా చెప్పాలో ఆలోచించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చెబుతున్న మైనారిటీ సంక్షేమం అంతా బూటకమని షర్మిల ఆరోపించారు. "చంద్రబాబు ప్రధాని మోదీకి వణుకుతున్నారు. బీజేపీకి, ఆర్ఎస్ఎస్ భావజాలానికి ముఖ్యమంత్రి గులాంగిరీ చేస్తున్నారు. మైనారిటీలకు నిధులిస్తే తమ సంక్షేమం ఎక్కడ ఆగిపోతుందోనని భయపడుతున్నారు" అని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు మైనారిటీల అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# గ్యాస్ కొరతపై విపక్షాల ఆందోళన

చేపట్టారు. కమరిషయల్ ఎల్పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్', 'మోడీజి, ఎల్పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంక వాద్రా గాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎప్‌స్టీపిన్ ÷ల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురువుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు. గ్యాస్‌పై అబద్దాలాడుతున్న మోదీ సర్కారుగ్యాస్ కొరత విషయంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ మండిపడింది. వాస్తవాన్ని ప్రజలకు చెప్పకుండా మోదీ సర్కారు అబద్ధమాడుతోందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. ఎల్‌పీజీ కొరతపై సభలో చర్చకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు పార్లమెంటు ముందు ప్రదర్శన నిర్వహించారు.

# కవిత ఇంటికి సీబీఐ

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నివాసానికి ఈరోజు సీబీఐ అధికారులు వచ్చారు. మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వెళ్లిన సీబీఐ అధికారులు, ఈ నెల 16వ తేదీన విచారణకు హాజరు కావాలని కోరుతూ ఆమెకు సమన్లు అందజేశారు. ఫిబ్రవరి 27న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో కవితతో పాటు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా 23 మందిని డిశ్చార్జ్ చేస్తూ సంచలన తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. సీబీఐ మోపిన అభియోగాలు నిరాధారమని కోర్టు అప్పట్లో పేర్కొంది. ట్రయల్ కోర్టు ఇచ్చిన డిశ్చార్జ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు... ట్రయల్ కోర్టులో ఈడీ కేసు విచారణను వాయిదా వేయాలని ఆదేశించడంతో పాటు, ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే సీబీఐ అధికారులు కవితకు సమన్లు అందించారు ఈ అంశంపై కవిత ఎక్స్ వేదికగా స్పందిస్తూ... "ఈరోజు మధ్యాహ్నం సీబీఐ అధికారులు నాకు నోటీసులు అందజేశారు. దీనిపై నా లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నాను. చట్టంపై నాకు నమ్మకం ఉంది. విచారణకు సంపూర్ణంగా సహకరిస్తాను" అని పేర్కొన్నారు.

## క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఎజత్‌తో లోకేశ్ భేటీ

అడివివరం, ఆనందపురం పరిధిలో రెండు చోట్ల సంస్థ ప్రతినిధులు భూములను పరిశీలించారు. తాత్కాలిక కార్యకలాపాలకు సెంట్రల్ పార్కు సమీపంలో ఓ ప్రైవేటు భవనాన్ని ఎంపిక చేశారు. అలాగే విశాఖ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఐటి సంస్థలకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నామని అన్నారు. ఇకపోతే మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం జిల్లాలో గురువారం పర్యటించారు. విపలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 83వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. లోకేశ్ దృష్టికి ప్రజలు పలు సమస్యలను తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.

# జిల్లాలను ప్రమోట్ చేయండి.. పెట్టుబడులను ఆకర్షించండి

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో**

**కలెక్టర్లకు ర్యాంకింగులిస్తాం**

**కమిట్మెంట్... కన్విన్స్... కో-ఆపరేట్**

**పెట్టుబడులను రాబట్టేందుకు కలెక్టర్లకు 3జ**

**ఫార్ములాలను నిర్దేశించిన ముఖ్యమంత్రి**

**అమరావతిలో క్రియేటీవ్ సిటీ, హిందూపూర్‌లో**

**ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు ప్రకటన**

**6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పెట్టుబడులు,**

**టూరిజం శాఖలపై సీఎం సమీక్ష**



అమరావతి, నంది పత్రిక....పెట్టుబడులు రాబట్టడం ఆయా శాఖలకు సంబంధించిన అంశంగా కాకుండా... జిల్లా కలెక్టర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు పెట్టుబడులు రాబట్టుకునేలా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో పెట్టుబడులను రాబట్టేలా కలెక్టర్లు కమిట్మెంట్‌తో పెట్టుబడిదారులను అన్వేషించి... పెట్టుబడులు పెట్టేందుకు కన్విన్స్ చేసి... ముందుకు వచ్చిన వారికి పూర్తిగా కో-ఆపరేట్ చేయాలంటూ జిల్లా కలెక్టర్లకు 3జ ఫార్ములాలను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజున ముఖ్యమంత్రి వివిధ అంశాలపై సమీక్షించారు. పెట్టుబడి, టూరిజం శాఖలపై జరిగిన చర్చల్లో సీఎం కీలకాంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి. పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. పెట్టుబడులు వస్తే... స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ పేరుతో అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ రీజియన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్ కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు. రీజియన్ల వారీగా పరిశ్రమలు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారు. పెట్టుబడులపై ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలి. అనుమతులు వేగంగా ఇవ్వటంతో పాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలి. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారు. ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశాం. ఇప్పుడు ఎయిర్ పోర్టు లాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయి. ఇప్పుడు భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్ గా మారుతుంది. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్ గా తయారు కావాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**పెట్టుబడులపై జిల్లాల్లోనూ సమావేశాలు పెట్టాలి** "పెట్టుబడులపై జిల్లాల్లో కూడా సమావేశాలు నిర్వహించాలి. పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంపై జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది... వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు. 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం... ఎకో సిస్టం కల్పించాం. ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోంది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి... లేదా ఐటీని ప్రమోట్ చేయాలి... ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి.. అగ్రికల్చర్ ప్రమోట్ చేయాలి. ఇలా ఏదో ఒక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను, అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి. జిల్లాలకున్న అడ్వాంటేజీలను ప్రమోట్ చేసి పెట్టుబడులను ఆకర్షించాలి. పెట్టుబడులు పెట్టేవారందరూ తమ దగ్గరకే రావాలని జిల్లా కలెక్టర్లు... మంత్రులు అనుకోకూడదు. పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలి. ఇదే విధంగా హైదరాబాద్ ను ప్రమోట్ చేయడం వల్లే వచ్చింది. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలి. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే లాంటి ఇన్ఫ్రా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. హిందుపూర్ సమీపంలో ఎలక్ట్రానిక్స్ సిటీని ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ఆతిథ్య రంగంలో అభివృద్ధికి ఆస్కారం** "ఏపీలో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి. అందుకే పర్యాటకానికి పారిశ్రామిక హోదాను కల్పించాం. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారు. ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు.. ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసే అంశంపై ఫోకస్ పెట్టాలి. పురాతన కట్టడాలు చాలా ఉన్నాయి.. వాటికి ఎంతో చరిత్ర ఉంటుంది.. వాటిని ఎంకరేజ్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల హోటల్ గదులు సిద్ధం కావాలి. వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలు పెద్ద ఎత్తున రావాలి. కన్వెన్షన్ సెంటర్లు, మైస్ సెంటర్లు నిర్మాణం చేయాలి. యుద్ధ ప్రభావాల నేపథ్యంలో విదేశాల కంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి పెద్దఎత్తున ఆకర్షణ పెరుగుతుంది. దేవాలయాలు పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాలతో పాటు... మానసిక ఉల్లాసాన్ని కలిగించే ప్రాంతాలు వాటిని అభివృద్ధి చేయాలి. పాపికొండలు, గండికోట భారత్ కే గ్రాండ్ కాన్యన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుంది. జిల్లాల వారీగా ఆయా ప్రాంతాల్లో ఉన్న పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలి. టూరిజం ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయటంతో పాటు మాన్యుమెంట్లను కూడా అభివృద్ధి చేయాలి. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుంది. కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరు. పులికాట్ సరస్సులో పర్యాటక ప్రాజెక్టును ప్రతిష్టాత్మక కంపెనీలకు అప్పగించి అభివృద్ధి చేయాలి. స్థానికుల్ని ఈ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం చేయటం ద్వారా వేగంగా అభివృద్ధి జరుగుతుంది. జాతీయ రహదారులపై వే సైడ్ అమెనిటీస్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, నైట్ హాల్ట్ కోసం గదులు నిర్మాణం చేపడితే పెట్టుబడులు వస్తాయి. ఏపీఐఐసీ ద్వారా చేసే ల్యాండ్ అలాట్మెంట్ లో 5 ఎకరాల వరకూ కేటాయింపులు చేసేలా జిల్లా కలెక్టర్లకు ఆథరైజేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. విజయవాడలోని డిస్నీల్యాండ్, భవానీ ఐ ల్యాండ్ లను పర్యాటకంగా అభివృద్ధి చేద్దాం. అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటు చేస్తాం. అమరావతిలో కంటెంట్ క్రియేషన్ చేసే వారిని ప్రోత్సహిస్తాం. ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్ద పీట వేస్తాం. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ పెరిగేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# శివ భక్తుల సేవలో 'జి.ఎన్.ఆర్' ఆసుపత్రి.. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన!





**పాదయాత్రికులకు సంజీవనిలా**

**'జి.ఎన్.ఆర్' సేవలు.. 16 ఏళ్లుగా**

**నిరంతరాయం.**

**ప్రతి ఏటా వెయ్యి కిలోమీటర్ల పైగా**

**నడిచివచ్చే భక్తులకు బాసటగా నిలుస్తున్న**

**డాక్టర్ నాగేశ్వరయ్య బృందం.**

**ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు, ఆయింట్‌మెంట్లతో**

**పాటు ఉచిత వైద్య సేవలు..**

కర్నూలు నంది పత్రిక..... మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులకు జి.ఎన్.ఆర్ చారిటబుల్ సొసైటీ కొండంత అండగా నిలుస్తోంది. కర్నూలు నగరం మీదుగా శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం భక్తులకు ఎంతో ఊరటనిస్తోంది. వైద్యులే కాదు.. తాము సేవకులం కూడా అని నిరూపిస్తూ జి.ఎన్.ఆర్ ఆసుపత్రి యాజమాన్యం సామాజిక బాధ్యతను చాటుకుంటోంది.

**వైద్య సేవలు - మానవత్వమే పరమార్థం:** జి.ఎన్.ఆర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. నాగేశ్వరయ్య గారి నేతృత్వంలో గత 16 ఏళ్లుగా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర వంటి సుదూర ప్రాంతాల నుండి వేల కిలోమీటర్లు నడిచి వచ్చే భక్తులకు పాదాల నొప్పులు, గాయాలు, గ్యాస్ మరియు ఇతర అనారోగ్య సమస్యల కోసం ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు, పెయిన్ రిలీఫ్ ఆయింట్‌మెంట్లను నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజ్‌మెంట్ ప్రతినిధి జి.ఎన్.ఆర్ కుమార్ మాట్లాడుతూ.. దేశం నలుమూలల నుండి వస్తున్న భక్తులకు మన ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి వైద్య సేవలు అందించడం గర్వకారణమని, ఇది తమ అదృష్టమని పేర్కొన్నారు. వైద్యులతో పాటు ఆసుపత్రి సిబ్బంది అందరూ కలిసి భక్తుల యాత్ర సుఖమయం కావాలనే లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.

**భక్తుల అభినందనలు:** ఎండ తీవ్రతను కూడా లెక్కచేయకుండా పాదయాత్ర చేస్తున్న తమకు ఈ వైద్య శిబిరం ఒక సంజీవనిలా పనిచేస్తోందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఈ స్థాయి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ నాగేశ్వరయ్య బృందాన్ని స్థానికులు మరియు భక్తులు వేనోళ్లా పొగుడుతున్నారు.

**పాల్గొన్న వారు:** ఈ వైద్య శిబిరంలో మేనేజింగ్ డైరెక్టర్: జి. లక్ష్మీదేవి డి.ఎం.ఓ డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ వంశీకృష్ణ

హాస్పిటల్ మేనేజర్: శివ హాస్పిటల్ సొసైటీ మేనేజర్: కుమార్ ల్యాబ్ ఇంచార్జ్: నరసింహ, రమేష్ మార్కెటింగ్ మేనేజర్లు: సంపత్, వి. తిమ్మప్ప, దామోదర్, విశ్వం మెడికల్ ఇంచార్జ్: బాలాజీ, అనిల్ నర్సింగ్ స్టాఫ్: మాధవి, అశోక్ రాఘవ మెడికల్ ఏజెన్సీస్: అశోక్ కుమార్ పాల్గొన్నారు

## రైతులను బలహీనం చేసేలా చట్టాలు

పేద రైతు, కౌలు రైతు కేంద్రంగా ఉన్న వ్యవసాయాన్ని చట్టాల ద్వారా కార్పొరేట్లకు కట్టబెట్టడానికి మార్గం సిద్ధం చేస్తున్నారనేది స్పష్టంగా తెలుస్తుంది. వ్యవసాయ సంక్షోభం, యువరైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయేగాని తరగడం లేదు. అందుకుగల కారణాలను, పరిష్కారాలను కనిపెట్టడంలో ప్రభుత్వం వైపు నుండి వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. చంద్రబాబు నాయుడు రాష్ట్ర అసెంబ్లీలో 'డిజిటల్ అగ్రికల్చరల్ మిషన్' పత్రాన్ని ప్రవేశ పెట్టినప్పుడు కొన్ని ముఖ్యాంశాలను ప్రస్తావించారు. స్వర్ణాంధ్ర 2047 సాధించే సమయానికి వ్యవసాయరంగంపై ఆధారపడే జనాభా 60 శాతం నుండి 10 శాతానికి పడిపోతుందని అంచనా వేస్తున్నారు. నేడున్న వ్యవసాయ భూములు కూడా 30 శాతం చాలవని అంటున్నారు.. మిగతాది అవసరం లేదన్న ధోరణి కనిపిస్తోంది. అంటే ఆ భూములను ఎవరికైనా అమ్ముకోవచ్చన్న ధోరణి కనిపిస్తోంది. వ్యవసాయ రంగంలో మిగిలిపోయే మిగతా 50 శాతం జనాభాను పట్టణాలకు తరలించి వారిని చీప్ లేబర్‌గా వాడుకోవచ్చన్న దుర్మార్గ ఆలోచన కూడా ఇందులో ఇమిడి ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం ఈ సంవత్సరం 100 లక్షల ఎకరాలను అమ్మకానికి సిద్ధం చేసింది. నూతన నీటి విధానం' ప్రకారం కాలువలకు, పొలాలకు మీటర్లు పెట్టి నీటి వాడకాన్నిబట్టి రైతుల నుండి చార్జీలు వసూలు చేస్తారు. పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి కంపెనీల నుంచి పెట్టుబడులు ఆహ్వానిస్తారు. ఈ విధానం పేద రైతులకు వ్యతిరేకమైనదిగా గుర్తించాలి. అప్పుడు సాగునీరు చాలా ఖరీదైనదిగా మారుతుంది. ఇకపోతే విత్తన బిల్లు 2025' చూస్తే రైతులకు ఆందోళన కలుగుతుంది. విద్యుత్ సవరణ చట్టం 2025' ప్రకారం మొత్తం విద్యుత్ వ్యవస్థను ప్రైవేటీకరించడం ప్రధానాంశం. ఐదు సంవత్సరాలలో క్రాస్ సబ్సిడీని రద్దు చేయాలనేది మరో కీలకాంశం.

# విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**-సెట్కూర్ సీఈవో డాక్టర్ కె వేణుగోపాల్**



కర్నూలు నంది పత్రిక.....ఉలిందకొండ లోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా ఉదయం 8 గంటలకు కల్లూరు మండల ప్రత్యేక అధికారి అయిన సెట్కూరు సీఈఓ డాక్టర్ కె వేణుగోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థినిలకు అనేక సదుపాయాలను కలుగజేస్తున్నదని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో పైకి ఎదగాలని, రాబోయే తరం విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని పిలుపునిచ్చారు . విద్యార్థినులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం అల్పాహారం,భోజనం అందజేయడం,మంచినీటి సౌకర్యం మరియు సౌచాలయ సౌకర్యాలపై ఆరా తీసి సంతృప్తిని వ్యక్తం చేశారు. హాస్టల్ యొక్క రికార్డులను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ చొరవతో నిర్మిస్తున్నటువంటి 16 స్నానపు గదుల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకొని రావాలని వార్డెన్ కల్పనను ఆదేశించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల అసెంబ్లీకి హాజరై వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 9వ తరగతి విద్యార్థులకు మార్చి నెల నుండే 10వ తరగతి పాఠ్యాంశాలను బోధించడం అభినందనీయమని దీనివల్ల సిలబస్ సకాలంలో పూర్తి అయి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను సమర్థవంతంగా వ్రాయగలుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లలిత,వార్డెన్ కల్పన మరియు సెట్కూరు సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా శక్తి దేశాభివృద్ధికి ఎంతో ముఖ్యం.

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



నంది పత్రిక.న్యూఢిల్లీ. మహిళలు సమాజ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, మహిళా శక్తి దేశ అభివృద్ధికి ఎంతో అవసరమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం న్యూ ఢిల్లీలోని సౌత్ అవెన్యూలో లోక్‌సభ సభ్యురాలు మంజుశర్మ నివాసంలో నిర్వహించిన రాష్ట్ర సేవికా సమితి మహిళాశాఖ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సేవికా సమితి మహిళలతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో ఉన్న పాత్రను ప్రశంసిస్తూ, మహిళా శక్తి దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమన్నారు. మహిళా చైతన్యం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం అని పిలుపు నిచ్చారు. రాష్ట్ర సేవికా సమితి మహిళా శాఖ కార్యక్రంలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఢిల్లీలో నిర్వాహకులకు అభినందించారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం....

**ప్రజల భద్రతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు.....**





నంద్యాల క్రైం, మార్చి12(నంది పత్రిక):- నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసి ట్రావెలింగ్ బస్సులలో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే వాహనాలలో ప్రజల భద్రతను దృషిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు మరియు సరైన భద్రతా చర్యలు,జాగ్రత్తలు పాటించాలని బస్సులలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు నంద్యాల పోలీసులు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు నంద్యాల జిల్లా రాత్రిపూట తిరిగే వాహనాలను ఆపి "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కడప నుండి నంద్యాల హైవే, కర్నూలు నుండి విజయవాడ వెళ్ళే వాహనాలు, నంద్యాల నుండి కర్నూలు ఎన్ హెచ్ 44 హైవే, కర్నూలు నుండి బెంగుళూరు వైపు వెళ్ళే వాహనాలు మరియు జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలలో ఈ "స్టాప్ - వాష్ అండ్ గో"కార్యాక్రమం నిర్వహించడం జరిగింది. అంతేకాక వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు, డ్రైవర్‌ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని డ్రైవర్లకు గుర్తు చేస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకుండా, రాంగ్ రూట్ లో వెళ్ళకుండా, పరిమితికి మించి ప్రయాణీకులకు ఎక్కించుకునే డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా పోలీసులు తెలియజేశారు.

# 16వ వసంతంలోకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాలలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు.







నంద్యాల సిటీ బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక ) రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం.. మడమ తిప్పని పంతం.. అడుగు తప్పని గమ్యం: 16వ ఏట వైఎస్సార్‌సీపీ ప్రస్థానం!, ప్రజా గుండెల్లో వైఎస్సార్‌సీపీ.. 15 ఏళ్ల నమ్మకం.. మరో పోరాటానికి సిద్ధం!, వైఎస్సార్ ఆశయాలకు వారసుడు.. 15 ఏళ్ల వైఎస్ జగన్ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం!, కష్టాల నుంచి కోట్లాది మంది ఆశల వరకు.. వైఎస్సార్‌సీపీ 15 ఏళ్ల విజయగాథ! ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పుట్టిన పార్టీ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేటితో 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెడుతోంది. 2011 మార్చి 12న ఇడుపులపాయ సాక్షిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాటిన ఈ మొక్క, నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకుంటున్నాయి. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధనే లక్ష్యంగా.. ఓదార్పు యాత్ర ద్వారా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన జగన్, 2011లో వైఎస్సార్‌సీపీని స్థాపించారు. 15 ఏళ్ల ఈ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జననేతగా ప్రజలకు చేరువయ్యారు. నాటి నుండి సాగిన జగన్ మోహన్ రెడ్డి పోరాటం అమోఘం, అనన్య సామాన్యం. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర... పార్టీ చరిత్రలో ఒక కీలక మలుపు. నంద్యాలలో...మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో...ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష ఆధ్వర్యంలో వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా ,ఎస్ ఈ సి మెంబర్ రామలింగారెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్,మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, స్టేట్ లీగల్ సెల్ అధికార ప్రతినిధి తిమ్మారెడ్డి,రాష్ట్ర మహిళ విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి అమృత రాజ్, వైసీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, జిల్లా సెక్రెటరీ లు దేవనగర్ బాషా, శివనాగిరెడ్డి, వైసీపీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు టి వి రమణ, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జిలు వైసిపి నాయకులు, కార్యకర్తలు,హాజరయ్యారు. అభిమానులు ముందుగా దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయం ఆవరణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ జెండాను వైసీపీ నేతలు ఆవిష్కరించారు. అలాగే నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్, వైఎస్సార్ సర్కిల్, సాయిబాబనగర్ లోని డా.వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు. వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, స్టేట్ జజుజ మెంబర్ పిపి నాగిరెడ్డి,మాట్లాడుతూ... జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం.. ప్రజల సంక్షేమం కోసం కులమతాలకు, వర్గాలకు, ధనిక, పేద అనే బేధం లేకుండా ప్రజల సంక్షేమమే ఊపిరిగా నిరంతరంగా కృషి చేసి 15 ఏళ్ళు పూర్తి చేసుకొని నేడు 16వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సంధర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఓదార్పు యాత్ర నుండి వేసిన అడుగులు ప్రజల సంక్షేమం దిశగా పోరాటాలు చేస్తూ నేటికి 15 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. కష్టాల నుండి కోట్లాది మంది ఆశయాల సాధనకు కృషిచేస్తున్న పార్టీగా ప్రత్యే గుర్తింపు ఉందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని, ప్రధానంగా పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నవరత్నాలాంటి పథకాలను అమలు చేసిందన్నారు. రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక పార్టీగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని, పేర్కొన్నారు. జననేత జగన్ మోహన్ రెడ్డి రాజకీయ తెరపై తనదైన ప్రత్యేక తను చాటుకున్నారన్నారు. మడమ తిప్పని పంతం అడుగు తప్పని గమ్యం వైపు పోరాటాలు చేస్తున్న 15 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్క వైసీపీ నేతలకు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు సరికొత్త ఉత్సాహంతో పార్టీని మరింత భలోపతం చేయాలని, రానున్న ఎన్నికల్లో మరోసారి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే ఊపిరిగా పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని తెలిపారు. జననేత 15ఏళ్ల ప్రస్థానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు, ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా సహాయ మలేరియా అధికారి ఆకస్మిక తనిఖీ.



బేతంచెర్ల మార్చి 12 ( నంది పత్రిక ). నంద్యాల జిల్లా సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ బేతంచెర్ల మండలం నందలి సీతారామపురం గ్రామమును గురువారం సందర్శించారు. పరిసరాల పరిశుభ్రత మరియు దోమల నియంత్రణపై గ్రామం నందలి ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ సెక్రెటరితో కలిసి వీధుల యందు తిరుగుతూ కాలువలను శుభ్రం చేయించి అబేటు ద్రావణం పిచికారి చేయించడం జరిగింది. గ్రామము నందున్న ఇండ్లలో ఉన్న నీటి తొట్టెలను పరిశీలించి, అందులో ఉన్న దోమ లార్వాలను పారబోయించడం జరిగింది. గ్రామము నందలి డెంగ్యూ కేసును పరిశీలించి, ఇండ్ల యందు పైరేత్రూమ్ ద్రావణమును ఇండ్లలో పిచికారీ చేయించడం జరిగింది. సాయంత్రం గ్రామము నందలి వీధుల గుండా ఫాగింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మెహతాబ్, జిల్లా సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, మలేరియా దోమల నియంత్రణ అధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య విస్తరణ అధికారి రాజామియా, పంచాయతీ సెక్రెటరీ షఫీ, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, సచివాలయం ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 16వ వైయస్సార్సీపి ఆవిర్భావ వేడుకలు



కొత్తపల్లి – నంది పత్రిక: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాసాధనకు జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకమే ఆయుధంగా ఆవిర్భవించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ వేడుకలు గురువారం మండల కేంద్రం కొత్తపల్లిలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కిచ్చన్న గారి సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు సోమల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 16వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వైఎస్ఆర్సిపి శ్రేణులు తొలుత పార్టీ జెండాను సగర్వంగా ఆవిష్కరించారు.అనంతరం భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుని ఒకరికొకరు ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మహానేత రాజన్నను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. అనంతరం మండల వైసీపీ కన్వీనర్ కే సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు సోమల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని నాయకులు కొనియాడారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి ప్రజల కోసమే పనిచేస్తూ, గతంలో వైసిపి ప్రభుత్వ కాలంలో సంక్షేమ పథకాల అమలులో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించి వైఎస్సార్‌సీపీ ఎవరికీ అందనంత ఎత్తులో ఉందన్నారు. పదహారేళ్ల కాలంలో వైఎస్ఆర్సిపి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రజల ఆశీర్వాదంతో ఎంతో గొప్పగా ఎదిగిందన్నారు.భవిష్యత్తులో జగనన్నకు అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తా ఒక సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షులు మా భాష, జిల్లా వైసీపీ నాయకుడు మహమ్మద్ గౌస్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు షేక్ రహంతుల్లా, కొత్తపల్లి మండల జనరల్ సెక్రెటరీ మునిరంగ, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు గనముల పరశురాముడు మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల యువజన అధ్యక్షులు లింగారెడ్డి, వైసిపి నాయకులు చింతమను శ్రీనివాసుల యాదవ్,నారాయణరెడ్డి, రమేష్ బాబు, ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా, తుంగభద్ర జలాలు సమృద్ధిగా ఉన్నా పంట కాలువలు లేక లక్షల ఎకరాలు నీటి కోసం ఎదురుచూపులు

**పంట కాలువలు నిర్మిస్తే వచ్చే ఏడాదికే 5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సాధ్యం**

**రాయలసీమ ప్రాజెక్టుల పట్ల పాలకుల నిర్లక్ష్యంపై "తెలుసుకో నాయకాడ ఏది ముందో ఎరగరా..?" అంటూ పాలకులను ప్రశ్నిస్తూ సందేశాత్మక గీతాన్ని విడుదల చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి.**



నంద్యాల సిటీ బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక ) దశాబ్దాలుగా సాగు, త్రాగు నీటి కోసం అల్లాడుతున్న రాయలసీమ గడ్డపై పాలకుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్రజలలో చైతన్య స్ఫూర్తిని నింపేలా గేయాలను విడుదల చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి నేడు మరో గళాన్ని విప్పింది. ఈ సందర్భంగా రాయలసీమ రైతుల ఆవేదనను, పాలకుల ప్రాధాన్యత లోపాలను ఎండగడుతూ రూపొందించిన ఒక ప్రత్యేక ఆడియో గీతాన్ని నంద్యాల సమితి కార్యాలయంలో సమితి కోశాధికారి చెరుకూరి వెంకటేశ్వర నాయుడు తో గురువారం విడుదల చేసింది.

**ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ..** "తెలుసుకో నాయకా.. ఏది ముందో ఎరగరా.. ప్రాధాన్యత పనులు పక్కన పెట్టి పాలన సాగిస్తే ప్రయోజనం ఏమిరా?" అంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు పొంతన లేదని సమితి కార్యవర్గ సభ్యులు విమర్శించారు. కృష్ణా నదిలో నీళు ల్లన్నా, ప్రాజెక్టులు పూర్తయ్యాయని పత్రికల్లో ప్రకటనలు ఇస్తున్నా, పొలాల దాకా నీరు చేరకపోవడానికి కారణం పంట కాలువల నిర్మాణం పూర్తికాకపోవడమేనని వారు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపారు. గోదావరి – బనకచర్ల అనుసంధానం అంటూ కోటలు దాటే మాటలు చెబుతున్న పాలకులు, కనీసం గొంతెండిపోతున్న ప్రజలకు త్రాగునీరు కూడా అందించలేకపోవడం ఉట్టి ఎక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు.

తడారిన గొంతులు, ఎండిన పంట పొలాలు సీమ విషాదానికి నిదర్శనాలనీ.. త్రాగునీటి కోసం మహిళలు పడుతున్న మానసిక వేదనను ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి చూడాలని డిమాండ్ చేశారు. జలసంరక్షణ చేస్తేనే రాయలసీమకు వెలుగు అనీ.. పాలకులు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కాలువల నిర్మాణం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చినప్పుడే అది నిజమైన పాలన అనిపించుకుంటుందని హితవు పలికారు.రాయలసీమ ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి, పెండింగ్‌లో ఉన్న పంట కాలువల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, రాయలసీమ గుండెల్లో ఆశలు నింపేలా నిజమైన జలకళను తీసుకురావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి పట్నం రాముడు, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, కృష్ణమోహన్ రెడ్డి, జానో జాగో మహబూబ్ భాష, నిట్టూరు సుధాకర్ రావు, రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరి: బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి



బద్వేల్, మార్చి 12 (నంది పత్రిక ):బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ ( హెచ్ పి వి ) టీకా కార్యక్రమాన్ని బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కె. రితీష్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. 14 నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా వేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్న వయస్సులోనే ఈ టీకా వేయించుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి బాలిక ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, వ్యాధి వచ్చాక బాధపడటం కంటే ముందే నివారించడం మంచిదని చెప్పారు. ముఖ్యంగా బాలికల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ టీకా వేయించాలన్నారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల 19 మంది బాలికలు పాల్గొని టీకాలు వేయించుకున్నారు. టీకాలు వేసిన అనంతరం వారికి సర్టిఫికెట్లు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వెంగళ రెడ్డి, మనోహర్ రెడ్డి బెనర్జీ, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ జె. వినయ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. వెంగయ్య, కె. చంద్రావతి, స్టాఫ్ నర్స్ మాధవి, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధన్ రావు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్లు, కాలువల్లో చెత్త వేస్తే ఆన్లైన్ జరిమానాలు.



**ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు. సిసి కెమెరాల ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య.**

తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 12 నంది పత్రిక నగరంలోని కాలువల్లో, రోడ్లపైన చెత్త వేసే వారిని సిసి కెమెరాల ద్వారా గుర్తించి ఆన్లైన్ జరిమానాలు విధించనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా నగరంలోని ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల పనితీరును స్మార్ట్ సిటీ, కెల్ట్రాన్ సంస్థ, అప్కాన్స్ ప్రతినిధులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలోని 20కూడళ్లు, 111 ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కెమెరాలను ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తారని తెలిపారు. సిసి టివి సర్వైవ్ లెన్స్ ద్వారా నగరంలోని 111ప్రాంతాల్లో సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. వీటి ద్వారా కాలువల్లో, రోడ్లపైన చెత్త వేసేవారిని గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా నగరంలో చెత్త కుప్పలు పడకుండా చర్యలు చేపట్టవచ్చునని తెలిపారు. నగరంలో ఉత్పత్తి అయ్యే భవన నిర్మాణ వ్యర్థాలు వేసిన వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని తెలిపారు. జూ పార్కు రోడ్డులోని 9 ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా అడవి జంతువుల కదలికలు గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టే వీలుంటుందని తెలిపారు. అలాగే నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత కల్పించే వీలుంటుందని తెలిపారు. అలాగే నగరంలోని 20 కూడళ్ళ వద్ద ఏర్పాటు ఘుజా (అడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్) చేస్తున్నారని తెలిపారు. వీటి ద్వారా వాహనాల సమయానికి అనుగుణంగా సిగ్నల్ మారడంతో కూడళ్ళ వద్ద ట్రాఫిక్ తగ్గుతుందని తెలిపారు. అత్యవసర వాహనాలు అంబులెన్సు వంటివి త్వరగా వెళ్లేలా సమన్వయం చేసి, ప్రమాదాలను తగ్గించే వీలుంటుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వారికి ఈ -చలాన్ ద్వారా ఆన్లైన్ జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ సర్వైలెన్స్, ఘుజా కెమెరాల ద్వారా చెత్త వేయడం, భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్లపై పారవేయడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి చర్యలు కెమెరాల్లో నమోదు అవుతాయని తెలిపారు. వీటి ద్వారా ఆన్లైన్ జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు నగర శుభ్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా జరిమానాలు తప్పించుకోవడంతో పాటు నగర అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, ట్రాఫిక్ పోలీసులు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, కెల్ట్రాన్, అప్కాన్స్ సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





నంది పత్రిక
శుక్రవారం 13 - 03 -2026

# నబి నగర్ లోని రాయల్ పబ్లిక్ స్కూల్ నందు ఘనంగా ఈద్ కిట్ల పంపిణీ





**నంద్యాల ప్రతినిధి. మార్చి 12. నంది పత్రిక:** నంద్యాల పట్టణం నడిగడ్డ లోని రాయల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అధ్యక్షులు వి.ఖాజా హుస్సేన్ మరియు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకుబ్, కరస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఈద్ కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జమాతుల్ ఉలుమా వల్ అయిమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు అబ్దుల్ హాది హాజరత్ మరియు నవభారత్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్ఎండి హుస్సేన్ పాల్గొనడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ యాకూబ్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా మెరుగుపడినటువంటి వారందరూ వారు సంపాదనలో 2.5% జకాత్ రూపంలో తీసి నిరుపేదలకు తోడ్పాటు అందించుట అల్లా యొక్క ఆదేశం మేరకు, మేము కూడా రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తరఫునుంచి దాదాపుగా 14 ఏళ్ల నుంచి రంజాన్ తోఫా అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం,రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 50 మంది తో మొదలుపెట్టి ఈరోజు దాదాపు 500 మంది పేదలకు నిరుపేదలకి మరియు అవసరార్థులకు రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని రంజాన్ తోఫా ఇవ్వడం జరుగుతుంది. ఈ రంజాన్ తోఫాలో దాదాపుగా 13 రకాల వస్తువులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి అయినటువంటి హజ్రత్ అబ్దుల్ హాది మాట్లాడుతూ డాక్టర్ యాకుబ్ మరియు ఇషాక్ వలి దాదాపుగా 16 సంవత్సరాల నుండి ఈ యొక్క రంజాన్ తోఫా పేద ప్రజలకు ఇచ్చి వారు కూడా అందరితో సమానంగా రంజాన్ పండుగ చేసుకోవాలని ఉద్దేశంతో ఈ కిట్లని ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. నవ భారత్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్ఎండి హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో నుంచి రెండున్నర పర్సెంట్ జకాత్ రూపంలో తీసి పేద ప్రజలకు పంచినట్లయితే వారు కూడా సంతోషంగా ఈ యొక్క ఈ రంజాన్ పండుగ నిర్వహించుకుంటారని, ఈ విధంగా చేయడం ద్వారా అల్లా యొక్క కృపా వల్ల మనం ఇతరులకు ఉపయోగపడినట్టు అవుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహేరా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ వి.యూసుఫ్ షరీఫ్ మౌలానా సాయి వాణి స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ బాషా మరియు రాయల్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నేడు బండి ఆత్మకూరులో అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డా

**బండి ఆత్మకూరు నందిపత్రిక మార్చి 12:** అన్నదాత సుఖీభవ కార్యక్రమం మూడో విడత పంపిణీ కార్యక్రమానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శుక్రవారం బండి ఆత్మకూరుకు రానున్నారు. ఈ విషయాన్ని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ప్రకటించారు. ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొని రైతులకు మెగా చెక్కులను పంపిణీ చేస్తారని ఈ పథకం ద్వారా మండల వ్యాప్తంగా 7734 రైతు కుటుంబాలకు నాలుగు కోట్ల 57 లక్షల రూపాయలు లబ్ది పొందుతారని ఏ ఓ తెలిపారు. అన్నదాత సుఖీభవ మూడో విడత పిఎం కిసాన్ 22వ విడత పంపిణీ కార్యక్రమం స్థానిక ఒకటవ గ్రామ సచివాలయం వద్ద శ్రీ లక్ష్మీ జనార్ధన దేవాలయం నందు నిర్వహిస్తున్నట్లు ఏవో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్రెడ్డి పాల్గొని పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఒక్కొక్క రైతుకు రాష్ట్ర వాటగా 4000 రూపాయలు కేంద్రపాట 2000 తో కలిపి మొత్తం 6000 రూపాయలు ప్రతి రైతు కుటుంబం ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు. ఒక్కొక్క రైతు కుటుంబానికి కేంద్ర సాయంతో కలిపి ఏడాదికి 20,000 రూపాయలు అనగా కేంద్రం ఇచ్చే 6000 సాయంతో కలిపి రాష్ట్రప్రభుత్వం మరో 14 వేలు ఇచ్చిందని పేర్కొన్నారు. మొదటి రెండో విడతల్లో ఐదు తీసివేయిలు చొప్పున మూడో విడత 4000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందించనున్నది. మరో విశిష్ట సంఖ్య కలిగి ఆధార్ బ్యాంకు ఖాతాతో ఎన్పీసీఐ లింకు చేసుకున్న రైతులకు మాత్రమే లబ్ధి పొందుతారని కావున రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని తమ బ్యాంకు ఖాతాలను ఆధారంతో తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని వెల్లడించారు ఈ పథకం పై సందేహాలను నివృత్తి కోసం155251 టోల్ ఫ్రీ నెంబర్ను అందుబాటులో ఉన్నదని రైతులు అన్నదాత సుఖీభవకు సంబంధించి ఎటువంటి సమస్యలున్న స్థానిక రైతు సేవా కేంద్రంలో అర్జీద్ ద్వారా తెలపాలని రైతులకు ఏవో విజ్ఞప్తి చేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతస్థాయికి చేరుకోవాలి.







**దేశంలో ఉన్నత పదవుల్లో మహిళలే ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.**

**మహిళలను గౌరవించే చోట , దేవతలు కొలువై ఉంటారు.**

**శానిటేషన్ మహిళా సిబ్బంది కి సన్మానం.**

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక )** దేశంలో ఉన్నత పదవుల్లో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని,మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతస్థాయికి చేరుకోవాలని,మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారని మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా పేర్కొన్నారు.నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మాబున్నిసా,కమిషనర్ బండి శేషన్న,వైస్ చైర్మన్ పామ్ షా వలి,కౌన్సిలర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ నాడు మహిళలకు సముచిత స్థానాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో శానిటేషన్ మహిళా సిబ్బందికి సన్మానం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాల్లో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు.మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారన్నారు.కుటుంబాన్ని చక్కదిద్దుకొని,పిల్లలు,భర్త కు అన్ని సౌకర్యాలు కల్పించి పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది ప్రతి ఒక్కరి నీ పేరు,పేరున అభినందిస్తున్నానని అన్నారు.ప్రతి రంగంలో మహిళలు ఒక శక్తిగా రాణించడం గర్వించదగ్గ విషయం అన్నారు.మహిళలు ఓర్పు,సహనం తో ముందుకు సాగాలన్నారు.సమాజంలో గౌరవాన్ని తగ్గించుకోకుండా మనపై మనం విశ్వాసం పెంచుకోవాలన్నారు.కుటుంబంలో భార్యా,భర్తలు జోడెద్దుల లాంటి వారని పిల్లలకు చిన్న తనం నుంచి సమాజంలో జరుగుతున్న విషయాలు తెలియజేస్తే భవిషత్తు ఉన్నతంగా మలుచుకోవచ్చన్నారు.మహిళలు అనుకుంటే సాధించలేనిది ఇది లేదని ,ప్రతి రంగంలో ముందుకు సాగిపోవాలన్నారు.మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ నెల 8 న జరిగిందన్నారు.మహిళలకు సముచితస్తానం ఇవ్వాలని శానిటేషన్ మహిళా సిబ్బందికి సన్మానం చేయాలని నిచ్చయించుకొని ఈ రోజు సన్మానం చేస్తున్నామన్నారు.మహిళలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని,మహోన్నత సేవలకు సత్కరించాలి,గౌరవించాలన్నారు.మహిళలు ఉంటేనే,పురుషులు ఉంటారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.రాజకీయంగా ప్రభుత్వాలు మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు.రాజకీయాల్లో సైతం మహిళలు రాణిస్తున్నారన్నారు.చైర్మన్ మాబున్నిసా చక్కటి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. నారీ లీగ్ లో భాగంగా చైర్మన్ కు సన్మానం చేయబోతున్నామని ప్రకటించి చేయకపోవడం విశేషం.దేశంలో ప్రథమ పౌరురాలు,ఆర్థిక మంత్రి,హోం మంత్రి,జిల్లా కలెక్టర్,మున్సిపల్ చైర్మన్ అందరూ మహిళలే అని గుర్తుచేశారు.రాష్ట్రంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న రెగ్యులర్ సిబ్బందికి మాత్రమే వారికి ఇచ్చే దుస్తులు, సబ్బులు,చెప్పులు, గ్లౌజు లు,కొబ్బరి నూనెలు అందిస్తారని,అప్ కాస్ సిబ్బందికి ఎక్కడా ఈ వస్తువులు ఇవ్వరని నంద్యాల లో మాత్రం చైర్మన్,వైస్ చైర్మన్లు,కౌన్సిలర్స్ అందరూ మన వద్ద పనిచేసే సిబ్బందికి అందరితో సమానంగా ఇవ్వాలని బడ్జెట్ రూపొందించి అన్ని వస్తువులు ఇవ్వడం రాష్ట్రంలో ప్రథమం అన్నారు.మనకోసం పాటుపడుతున్న వారందరికీ ఇస్తూ నలుగురు మహిళలకు సన్మానం చేశారు.స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ప్రొటెక్షన్ గ్రూపుకు చేరుకున్న ఘనత మీ కష్టంతోనే సాధ్యమైందని సిబ్బందిని,అధికారులను అభినందించారు.ఏప్రిల్ 1 నుంచి ప్రత్యేక టీం వస్తుందని నంద్యాలలో టాయిలెట్స్,కాల్వలు,పార్కులు,ప్లే గ్రౌండ్స్,వీధులు,డంపింగ్ యార్డ్ శుభ్రంగా పెట్టేందుకు వస్తున్న ఈ టీం కు అందరూ సహకరించాలన్నారు.నంద్యాలలో ప్రతి ఒక్కరు కష్టపడితే భారతదేశంలో కీర్తించే స్థాయికి వస్తున్నారు.మహిళలు అందరికీ వందనాలు తెలిపారు. అనంతరం ఆప్ కాస్ సిబ్బందికి సబ్బులు,నూనె బాటిల్స్ అందించారు. ఈ కార్యక్రమంలోశానిటేషన్ అధికారులు మురళీధర్,లక్ష్మీనారాయణ,శివప్రసాద్ రెడ్డి,కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీఎంలో ఘనంగా జాతీయ సాంకేతిక సదస్సు




**పాణ్యం. మార్చి 12. నంది పత్రిక న్యూస్.** మండలంలోని ఆర్ జి ఎం ఇంజనీరింగ్ కళాశాల ఈ ఈ ఈ విభాగం ఆధ్వర్యంలో గురువారం 22వ జాతి జాతీయ సాంకేతిక సదస్సు ప్రవాహ 26 ప్రారంభమైంది. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 22వ జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఈ సాంకేతిక సదస్సు విద్యార్థుల సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు మరియు పరిశోధనా ఆలోచనలను ప్రోత్సహించే వేదికగా నిలుస్తుంది.ఈ కార్యక్రమంలో పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, టెక్నికల్ క్విజ్, కోడింగ్ బ్యాటిల్, సర్క్యూట్ ట్విస్టింగ్, ఈవి స్పార్క్ మరియు మోడల్ ప్రెజెంటేషన్ వంటి విభిన్న సాంకేతిక పోటీలు నిర్వహించబడ్డాయి. దేశంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు.పవర్ సిస్టమ్స్, పవర్ ఎలక్ట్రానిక్స్ డ్రైవ్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్, స్మార్ట్ ఎనర్జీ , ఐ ఓ టి కంట్రోల్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ మెషీన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జెనెటిక్ ఆల్గోరిథమ్స్ తదితర ఆధునిక సాంకేతిక అంశాలపై పేపర్లు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయబడ్డాయి. కళాశాల చైర్మన్ డా.ఎం.శాంతిరాముడు ప్రధాన పరిరక్షకులుగా, ప్రిన్సిపాల్ డా.టి.జయచంద్ర ప్రసాద్ ప్రధాన సమన్వయకర్తగా, డైరెక్టర్ డాక్టర్ డి.వి. అశోక్ కుమార్ సహ సమన్వయకర్తగా, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ వి.నాగ భాస్కర్ రెడ్డి కన్వీనర్గా, డా.డి.లెనిన్, శ్రీ వై.విజయా సురేష్ సహ కన్వీనర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమమునకు వై.అశోక్ రెడ్డి, జేటీవో, బిఎస్ఎన్ఎల్ కర్నూలు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ టెలికాం సెక్టర్ లో ఎలక్ట్రికల్ అప్లికేషన్స్ గురించి సోదాహరణంగా వివరించారు.దేశవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ విద్యార్థులు ఈ జాతీయ స్థాయి సాంకేతిక సదస్సులో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం రిపుల్ 2కే 26 సావనీర్ లను ఆవిష్కరించారు.

# కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు దొంగే దొంగ దొంగ అన్నట్లుంది..

### టిడిపి అధ్యక్షులు గుడిసె ఆదికృష్ణమ్మ



**కర్నూలు నంది పత్రిక.....** వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నిన్నటి దినము మీడియా ప్రతినిధుల సమావేశంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయడాన్ని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ తీవ్రంగా ఖండించారు. గురువారం వారు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కర్నూలు నుండి పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 నుండి 2024 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసినటువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాడని, వైసిపి ప్రభుత్వం హయాంలో ఏ ఒక్క సామాజిక వర్గం వారికి కూడా న్యాయం చేకూర్చలేదని ముఖ్యంగా రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తంగా మార్చివేసి తన అన్యాయులకు దోచి పెట్టేందుకు ఎన్నో అక్రమ మార్గాలను చూపించాడని అలాంటి వ్యక్తి నేడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ రాష్ట్రంను అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారని ముసలి కన్నీరు కారుస్తున్న జగన్మోహన్ రెడ్డి గారు తన ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో ఏ ఏ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారు ప్రజలకు వివరిస్తే బాగుంటుందని ఆమె సూచన చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికార మదంతో ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు రాష్ట్రంలోని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకుల పైన కక్ష సాధింపు చర్యలకే తన పూర్తి సమయాన్ని కేటాయించారని ఏ కారణం లేకుండా ఆనాడు అరెస్టుల పర్వం కొనసాగించారని గుర్తు చేశారు . జగన్మోహన్ రెడ్డి హయాంలో చెత్త పై కూడా పన్ను వేసి ఆ సొమ్మును కూడా తన అనుయాయులకు చేరేలా కృషి చేశాడు తప్ప ప్రజలకు ఆయన చేసిన మేలు శూన్యమని గుర్తు చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి చెప్పిన మోసపూరితమైన మాటలను నమ్మిన రాష్ట్ర ప్రజలు 2019లో అధికారాన్ని కట్టబెడితే ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేశారని అందువల్లనే జగన్మోహన్ రెడ్డి గారికి 2024సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి కూటమి పార్టీలకు 164 స్థానాలను అప్ప చెప్పారని, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తమ కక్ష తీర్చుకున్నారని అన్నారు. అయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారాన్ని కోల్పోయిన తర్వాత మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిలా ప్రవర్తిస్తున్నారని నిన్నటి వారి మాటలను బట్టి అర్థమవుతుందని, జగన్మోహన్ రెడ్డి గతంలో మాదిరిగానే ప్రస్తుతం కూడా ప్రజల మధ్యన చిచ్చు రేపేందుకు కుట్రలు చేస్తున్నారని తన కలబొల్లి మాటలను నమ్ముతారని అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసి మరల ప్రజల మద్దతు పొందాలని ప్రయత్నిస్తున్నాడని ఒకసారి నమ్మి మోసపోయిన ఈ రాష్ట్ర ప్రజలు మరోసారి జగన్ మాటలను నమ్మి మోసపోయే స్థితిలో లేరన్న విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి గుర్తుంచుకుంటే మంచిదని హెచ్చరిక చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమను కూడా తెచ్చిన పాపాన పోలేదని ఆనాడు వారు కొనసాగించిన కల్తీ మధ్యము వ్యాపారము, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువతను బానిసలను చేశాడని గుర్తు చేశారు. అయితే ఆనాడు జగన్మోహన్ రెడ్డి కొనసాగించినటువంటి అస్తవ్యస్త విధానాల నుంచి ఈ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తూ నేటి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకొని రావడానికి , పారిశ్రామిక రంగానికి కావలసిన అన్ని సౌకర్యాలను వనకరుస్తూ రాష్ట్ర యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలియజేశారు.

అదే వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు రాకపోవడమే కాక రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా వైసీపీ వారి అరాచకాలకు బెదిరిపోయి పక్క రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోయిన సంగతిని గుర్తు చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వము అభివృద్ధి సంక్షేమము సమాన దృష్టితో ముందుకు నడిపిస్తున్నారని అలాగే గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చి ప్రజల మద్దతును చురగున్నారని ఇది జీర్ణించుకోలేని జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వము పైన చంద్రబాబు నాయుడు పైన తప్పుడు ప్రచారానికి పూనుకుంటున్నారనిను తనలాగా చంద్రబాబునాయుడు ఏ రోజు వరదాల చాటు రాజకీయం చేయలేదని అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి శ్రేయస్య ధ్యేయంగా పనిచేయుచున్నారని జగన్ చేసే ఆరోపణలను చూస్తే దొంగే దొంగ దొంగ అన్నట్లు జగన్ ధోరణి ఉందని తెలియజేశారు

# 16వ వసంతంలోకి అడుగుపెట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.

### జెండావిష్కరణ గావించిన ఎంపీపి బుగ్గన నాగ భూషణం రెడ్డి.



**బేతంచెర్ల మార్చి ( నందిపత్రిక).** బేతంచెర్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం వైసిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.వైసిపి అధినేత మాజీ సీఎం సంక్షేమ సామ్రాట్ అభివృద్ధి ప్రదాత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వై ఎస్ఆర్సిపి) 16వ ఆవిర్భవ దినోత్సవం శుభ సందర్భంగా.రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు.బేతంచెర్ల పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైసీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం శేషారెడ్డి హై స్కూల్ దగ్గర వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఆర్ఎస్ రంగాపురం,సిమెంట్ నగర్ గ్రామాల్లో కూడా వైసీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్.చలం రెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్ర రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజాహుస్సేన్, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల షేక్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, మాజీ వార్డ్ మెంబర్లు, వైసిపి వివిధ అనుబంధ విభాగం,పార్టీ విభాగం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాజీ తాజా వివిధ చైర్మన్లు,వైయస్సార్ కుటుంబ సభ్యులు,ఆర్ఎస్ రంగాపురం,సిమెంట్ నగర్ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వరకట్నం పేరుతో వేధింపులు

## బాలింతను చితకబాదిన అత్తమామలు







**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 12:** బాలింత అన్న కనికరం కూడా వారిలో కలగలేదు. అదనపు కట్నం కోసం ఆ మహిళను అత్తమామలు కలిసి చితకబాదిన సంఘటన వెలుగులోకి వచ్చింది. మూగ దెబ్బలతో గాయాల పాలైన మహిళ నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఉంది. బాధితురాలు త్రివేణి తెలిపిన వివరాల మేరకు సంఘటనకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి తో త్రివేణి కి రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. తన తల్లిదండ్రులు సుమారుగా 60 లక్షల రూపాయలు వరకట్నం కింద తన భర్తకు ఇచ్చారని పేర్కొంది. అయినప్పటికీ ఇంకా అదనంగా డబ్బు కావాలని తన భర్త గత కొద్ది కాలం నుండి వేధిస్తున్నాడని బాధితురాలు పేర్కొంది. తన తల్లిదండ్రులది విజయవాడ అని, తన కుటుంబ సభ్యులకు పేరున రెండు ఎకరాల పొలం ఉందని, అది కూడా వరకట్నం కింద తీసుకొని రావాలని గత కొద్ది రోజుల నుండి తన భర్త నుండి వేధింపులు ఎక్కువయ్యాయని తెలిపింది. వేధింపులు ఎక్కువ కావడంతో గతంలో తాము చేసిన ఫిర్యాదు మేరకు బెంగుళూరు మార్తల్లి లో కూడా తన భర్త పై కేసు నమోదు చేశారని త్రివేణి తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం సాయంత్రం తమ అత్తమామలు విచక్షణారహితంగా తనపై చేయి చేసుకున్నారని వైద్య సేవల నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం రాత్రి చేరినట్లు బాధితురాలు త్రివేణి పేర్కొంది. తను ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తన ఇంట్లో ఉన్న పాపను తీసుకొని వచ్చి ఆస్పత్రి దగ్గర వెళ్లారని, అస్వస్థకు గురైన చిన్న పాపకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారని మహిళ కన్నీటి పర్యంతం అయిపోయింది. గత కొద్దికాలం నుండి అత్తమామలు వరకట్నం పేరుతో తనను మానసికంగా వేధిస్తున్నారని మహిళ పేర్కొంది.

**నన్ను వెళ్ళగొట్టాలని చూస్తున్నారు** తన అత్తమామలు భర్త కలిసి నన్ను వెళ్ళగొట్టాలని చూస్తున్నారని బాధితురాలు త్రివేణి మరో ఆరోపణ చేసింది. గురువారం సాయంత్రం ఎలక్ట్రానిక్ మీడియాతో త్రివేణి మాట్లాడుతూ తన మామ చిన్న రామ సుబ్బారెడ్డి తనను రాడ్డుతో కొట్టరాని చోట కొట్టారని ఆరోపించింది. తన భర్త తనతో సరిగా కాపురం చేయడం లేదని, ఎప్పుడూ తన దగ్గర ఉండడం లేదని పేర్కొంది. తన అత్త మామ తమ ఇంటి పక్కనే ఉంటారని, తన భర్త కోసం తాను మంగళవారం అక్కడికి వెళితే తన అత్త లక్ష్మీదేవి జడ పట్టుకొని నన్ను లాగిందని పేర్కొంది. జడ లాగే ప్రయత్నంలో ఆమె కింద పడి కాలికి గాయమైందని, ఇది గమనించిన తన మామ రామ సుబ్బారెడ్డి ఇంట్లోకి వెళ్లి రాడు తీసుకొని వచ్చి తనను కొట్టడం జరిగిందని త్రివేణి ఆరోపించింది. తన భర్త సమక్షంలోనే తన అత్తమామలు తనను కొట్టారని పేర్కొంటూ ఉంది. తాను వెంటనే అంబులెన్స్ కు సమాచారం అందిస్తే ఆసుపత్రికి వెళ్లేందుకు తనతో ఎవరూ రాలేదని పేర్కొంటూ ఉంది. నేను ఒక్కదాన్నే అంబులెన్సులో వెళ్లి నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చేరడం జరిగిందని అన్నారు. తర్వాత తన పాపను ఇతరుల చేత ఇచ్చి ఆసుపత్రికి పంపడం జరిగిందని పేర్కొంది. తర్వాత పోలీసులు వచ్చి ఈ విషయంపై కేసు పెడతావా పెట్టవా అని తనను అడిగారని ఆరోపిస్తూ ఉంది తనకు ఎలాంటి దెబ్బలు తగలేదని డాక్టర్ ను చెప్పమని పోలీసులు ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించింది. తనవాళ్లు అందర్నీ డబ్బుతో కొనేశారని ఎలాగోలా తనను ఇంటి నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించింది. ఇలాంటి చేష్టలు చేయబట్టే మొదటి భార్య, వెళ్లిపోయిందని, ఆమె జీవితం అన్యాయం చేసి, తిరిగి తన జీవితాన్ని కూడా అన్యాయం చేయాలని చూస్తున్నారని త్రివేణి ఆరోపిస్తూ ఉంది. అయితే ఈ విషయంపై పోలీసులు ఆమెను ప్రశ్నిస్తే ఆలోచించుకొని కేసు పెడతానని చెప్పడం గమనార్హం.

## అక్రమాలకు నిలయంగా మారిన రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ను తొలగించాలి.

**రాయలసీమ యూనివర్సిటీలో జరిగిన,జరుగుతున్న అవినీతి లు,అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి ఉన్నత ముఖ్య కార్యదర్శి కి ఉత్తరాల ద్వారా విన్నపం.**



**కర్నూలు నంది పత్రిక......** అవినీతి, అక్రమాలకు నిలయంగా రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ను తక్షణమే తొలగించాలని ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కె.రమణ ,ఆర్ పిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.నాగరాజు లు డిమాండ్ చేశారు. గురువారం వర్సిటీ నందు పోస్టు కార్డుల ద్వారా ఉన్నత విద్య ముఖ్య కార్యదర్శి కి ఉత్తరాల ద్వారా విన్నపంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టిన నుండి నిత్యం వివాదాలకు నిలయంగా మారారని ఆరోపించారు. వర్సిటీలోని విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా పట్టించుకోకుండా, గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహించడం జరుగుతుందని అసహనం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో అన్ని తానైనా నడిపిస్తూ, ప్రతి పనికి వాటా అంటూ, టెండర్ల నియామకాల్లో కూడా ముడుపులు ముట్టజెప్పాల్సిందే అంటూ రిజిస్ట్రార్ లోపాయికారి ఒప్పందాలు కుదురుచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో ఉన్నోళ్లకు ఉన్నంత, తిన్నోళ్లకు తిన్నంత అన్న చల్లంగా రిజిస్టర్ వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. యూనివర్సిటీ ఖజానాను మరమ్మత్తులు,పనుల పేరుతో ఖాళీ చేసి ప్రక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కాన్వకేషన్ కు ఆడిట్ లేని కారణంగా విచ్చలవిడిగా లక్షల రూపాయలు ఖర్చు చేశారని, వాటిని నేటికీ ఏమాత్రం కూడా బహిర్గతం చేయలేదని అన్నారు. రిజిస్ట్రార్ బీఈడీ కళాశాలల యాజమాన్యాలతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని, బీఈడీ కళాశాలలో జరగాల్సిన అనుమతులకు సంబంధించిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ను యూనివర్సిటీలో జరపడం జరుగుతుందని, తద్వారా బిల్డింగ్ లేని కళాశాలల యొక్క యాజమాన్యాల మేలును తలపించడం కోసమే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అనేక అక్రమాలు జరిగాయని, వర్సిటీలో ఏజీ ఆడిట్ జరుగుతోందని, ఈ ఆడిట్ నిష్పక్షపాతంగా జరిపించాలని, జరిపించడం ద్వారానే అవినీతి, అక్రమాలు బయటికి వస్తాయని అన్నారు. ఉన్నతాధికారులు సంవత్సరం కాలం పూర్తి చేసుకున్నప్పటికీ కూడా ఏ మాత్రం కూడా వర్సిటీ అభివృద్ధికి నోచుకోకుండా ఉందని అన్నారు. రీస్టార్ట్ ను తొలగించాలని అనేకమార్లు వర్సిటీ వీసీ గారికి విన్నపిస్తే, ఇచ్చిన వినతి పత్రాలు, చెప్పిన విన్నపాలు గాలికి గాలికి వదిలేసి, కనురెప్పల కాపాడుకుంటున్నారని అన్నారు. కావున రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ అధికారి స్పందించి తక్షణమే రిజిస్ట్రార్ ను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విస్తృతంగా ప్రత్యక్ష ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హరీష్,రాజు ఏఐఎస్ఎ, పిడిఎస్ యు,ఆర్పిఎస్ఎఫ్, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పోస్టుకు దరఖాస్తుల గడువు మార్చి 30 వరకు పొడిగింపు

**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ కింద డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పోస్టుకు దరఖాస్తుల సమర్పణ గడువును 2026 మార్చి 30 సాయంత్రం 5.00 గంటల వరకు పొడిగించినట్లు జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి-కమ్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తెలిపారు. ఈ మేరకు ముందుగా 23-02-2026 తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్ నం.04/2026 ప్రకారం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడినట్లు పేర్కొన్నారు. గౌరవ ప్రధాన జిల్లా న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు దరఖాస్తుల గడువు 10-03-2026 నుండి 30-03-2026 సాయంత్రం 5.00 గంటల వరకు పొడిగించబడినట్లు తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేయని అర్హత గల అభ్యర్థులు ఈ పొడిగించిన గడువులో తమ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని సూచించారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఇతర నిబంధనలు మరియు షరతులు యథాతథంగా కొనసాగుతాయని తెలిపారు. అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు సముదాయం, కర్నూలు ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## క్యాన్సర్ నివారణకు హెచ్ పివి వ్యాక్సిన్



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 12 :** గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకుగాను హెచ్ పి వి ( హ్యూమన్ పాపిలోమ వైరస్) వ్యాక్సిన్ ను ఇవ్వడం జరుగుతుందని బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సవిత, భావన రెడ్డిలు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ వ్యాక్సిన్ ను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రి పని దినములలో ఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 14 సంవత్సరములు నిండిన బాలికలకు వ్యాక్సిన్ ఇస్తామని పేర్కొన్నారు. వ్యాక్సిన్ కొరకు బాలికలు ఆసుపత్రికి వచ్చినప్పుడు తల్లిదండ్రుల అంగీకార పత్రము తో పాటు ఆధార్ కార్డును కూడా తప్పనిసరిగా తీసుకొని రావాలని వారు విజ్ఞప్తి చేశారు. గురువారం 12 మంది బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేయడం జరిగిందని వైద్యాధికారులు పేర్కొన్నారు.

## శ్రీశైలం కు పాదయాత్ర చేసే భక్తులను అతిధులుగా భావించి అన్నదాన కార్యక్రమములు

**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఎల్. భాస్కర్ ఒక ప్రకటనలో ఉగాది ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని బళ్లారి చౌరస్తా ఆంజనేయ స్వామి టెంపుల్, మరియు కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పూడి చెర్ల, ఏ. గోకులపాడు నందు శ్రీశైలం పాదయాత్రికులకు ప్రథమ చికిత్స వైద్య శిబిరాలలో వైద్య సిబ్బంది భక్తులకు తగు సూచనలు సలహాలు ఇస్తున్నారు.ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో మరియు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాదయాత్ర చేస్తూ శ్రీశైలం కు చేరుకుంటారని, శ్రీశైలం కు పాదయాత్ర చేసే భక్తులను అతిధులుగా భావించి అన్నదాన కార్యక్రమములు నిర్వహిస్తున్నారని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తరపున భక్తులకు ఆరోగ్య సూచనలు తగు సలహాలు ఇస్తున్నారు. నడిచే భక్తులు తలపై టోపీ కానీ టవల్ కానీ వేసుకోవాలన్నారు భక్తులకు ప్రథమ చికిత్స నిమిత్తము ఆయా ప్రాంతాలలో ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. దాతలకు ఈ క్రింది ఆరోగ్య సలహాలు పాటించవలెనని కోరుచున్నాము ప్రస్తుతం ఎండాకాలం కావున భక్తులకు ఆహారంతో పాటు పరిశుభ్రమైన నీటిని అందించడం మంచిది. త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలి, త్రాగునీరు శుభ్రమైన పాత్రలలో ఏర్పాటుచేసి వాటికి కులాయి బిగించి వాడడం ద్వారా నీరు కలుషితం కాదు. అవకాశం ఉన్నచో దాతల సహకారంతో మినరల్ వాటర్ బిగించి వాడడం ద్వారా నీరు కలుషితం కాదు, వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే భక్తులకు వడ్డించవలెను. భోజనం తయారు చేయు పాత్రలు ప్లేట్లు గ్లాసులు శుభ్రముగా వేడి నీళ్లలో కడుక్కొనవలెను. అని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు.

## నూతనముగా ఎన్నికైన ఎంపీపీని... ఎంపీడీవో డి. గోపికృష్ణ సన్మానించారు



**జూపాడుబంగ్లా: మార్చి:12: (నంది పత్రిక )** నూతనముగా ఎన్నికైన ఎంపీపీనీ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గురువారం ఎంపీపీ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించాడు. మండలాభివృద్ధికి అధికారులతో కలిసి పని చేయాలని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మోహన్ నాయక్, పంచాయతీరాజ్ ఏఈ బషీర్ ఎంపీపీ కార్యాలయంలో మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పరివర్తన లైఫ్ సెంటర్‌లో నిత్యావసర సరుకులు పంపిణీ



నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్బిసి ప్రాంతంలో ఉన్న పరివర్తన లైఫ్ సెంటర్‌లో సేవా కార్యక్రమం నిర్వహించారు.సమాజ సేవలో భాగంగా శిల్ప నాగిని రెడ్డి అక్కడ నివసిస్తున్న వారికి నెలకు సరిపడే నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఇతర అవసరమైన వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా శిల్ప నాగిని రెడ్డి మాట్లాడుతూ అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. పరివర్తన లైఫ్ సెంటర్ నిర్వాహకులు మరియు అక్కడ నివసిస్తున్న వారు శిల్ప నాగిని రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులు పంపిణీ...

**మందడి దొరబాబు రెడ్డి**

**పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరచాలి**



**జూపాడుబంగ్లా మార్చి 12 (నంది పత్రిక )** మండల పరిధిలోని తరిగొప్పుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలుగు యువత మండల అధ్యక్షుడు మందడి దొరబాబు రెడ్డి, విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే ప్యాడు, పెన్ను పెన్సిల్, వాటర్ బాటిల్స్, అందజేశారు. ఈ సందర్భంగా మందడి దొరబాబు రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి గ్రామానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారన్నారు. ప్రతి ఒక్కరూ కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మంచి మార్కులు సాధించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు,విజయలక్ష్మి, టిడిపి యూత్ నాయకులు నాగార్జున, జబివుల్ల, శరత్, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రం ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణి.



**కేసముద్రం, మార్చి 12(నంది పత్రిక):** సత్య సాయి సేవా సమితి కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్, పెన్ లను 58 మంది విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు వోలం గోవర్ధనగిరి, సామల శ్రీనివాస్ లు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మ స్థైర్యంతో ఉండాలని, మానవ ప్రయత్నంలో ఎలాంటి లోపం లేకుండా ఉంటే దానికి ఫలితం అనుకూలంగా ఉంటుందని, సానుకూలంగా, పాజిటివ్ ఆలోచన ధోరణి కలిగి ఉండాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ, సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి రాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహా రెడ్డి, కుమారస్వామి, మధు, యాదగిరి, మదన్మోహన్, శ్రీనివాసులు, ముదిగిరి సదయ్య, విజయ్ చందర్, సురేష్, భద్రాసింగ్, నాగయ్య, శ్రీనివాస్, రాజేందర్, సత్యనారాయణ, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కె.షాట్ స్టేట్ ఒలింపియాడ్‌లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ

**7వ తరగతి విద్యార్థికి రాష్ట్ర స్థాయి 1వ ర్యాంక్**

**9వ తరగతి విద్యార్థికి 3వ ర్యాంక్**

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక )** నంద్యాల క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు నిర్వహించిన కె.షాట్ ఒలింపియాడ్ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు.ఈ పరీక్షలో మా పాఠశాలకు చెందిన ఎన్. కార్తిక్ (7వ తరగతి) రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించి విశేష ప్రతిభ కనబరిచాడు. అలాగే హరిచరణ్ (9వ తరగతి) రాష్ట్ర స్థాయిలో తృతీయ ర్యాంక్ సాధించి పాఠశాలకు మరొక గౌరవాన్ని తీసుకువచ్చాడు. విద్యార్థుల ఈ ఘన విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ శ్రీ సుధాకర్ గారు వారికి మెడల్స్, సర్టిఫికేట్లు మరియు మొమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పాఠశాల యాజమాన్యం తెలిపింది. భవిష్యత్తులో కూడా శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, క్రాంతినగర్, నంద్యాల విద్యార్థులు ఇలాగే ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాఠశాలకు మరిన్ని విజయాలు అందించాలని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.



# పశ్చిమగోదావరి జిల్లాలో టూరిజం అభివృద్ధికి హోటల్స్ నిర్మాణాలకు చర్యలు తీసుకోండి ..



**ఒక రాత్రి ఉండడానికి రూమ్స్, హోటల్స్ లేకపోతే ఎకానమీ ఎలా అభివృద్ధి చెందుతుంది అని ప్రశ్న.**

**కమర్షియల్ ప్రణాళికలు కాకుండా, ప్రమోషన్స్ ను ప్రోత్సహించాలి...**

**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..**

**జిల్లాలో గుర్తించిన రెండు ప్రదేశాల్లోని ఆర్ అండ్ బి స్థలాలను టూరిజం అభివృద్ధికి మంజూరు చేయాలి...**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 12 నంది పత్రిక అమరావతి సచివాలయం ఐదవ బ్లాక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం నిర్వహించిన రెండవ రోజు కలెక్టర్ ల సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. టూరిజం అభివృద్ధి పై చర్చకు వచ్చిన సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవిస్తూ జిల్లాలో ప్రభుత్వ భూములు కొరత ఉందని తమరికి తెలిసిందేనని, జిల్లాలోని రెండు ప్రదేశాల్లో ఆర్ అండ్ బి స్థలాలను గుర్తించి పర్యాటకం అభివృద్ధిలో భాగంగా హోటల్స్ నిర్మాణానికి ప్రతిపాదనలను టూరిజం అండ్ కల్చర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జెన్ కు ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. జిల్లాలో గుర్తించిన ఆర్ అండ్ బి స్థలాలను పర్యాటక శాఖకు అప్పగించేందుకు తగు ఆదేశాలను ఇప్పించవలసిందిగా ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ విన్నవించడం జరిగింది. ఈ సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిస్తూ ఆ భూములను జిల్లా యంత్రాంగానికి వెంటనే అప్పగించాలని ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణ బాబును ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ బాబు మాట్లాడుతూ తమ ఆదేశాల మేరకు భూములు మంజూరు చేసేందుకు ఆర్డిసి సైట్ రూపొందించడం జరిగింది అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని భూములు చాలా ఖరీదైనవని అక్కడ హోటల్స్, లేక కమర్షియల్ యాక్టివిటీ ఏది అనుకూలమో పరిశీలించి భూములను అప్పగిస్తామని కృష్ణ బాబు ముఖ్యమంత్రికి తెలియజేయడంతో, వెంటనే ముఖ్యమంత్రి మాట్లాడుతూ కమర్షియల్ ప్లాన్స్ చేస్తే టూరిజం ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. కావాలంటే మల్టీస్టోర్డ్ భవనాన్ని నిర్మించి ఒక ఫ్లోర్ లో కమర్షియల్ కాంప్లెక్స్ కూడా పెట్టుకోవచ్చని సూచించారు. పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలలో పర్యాటకం అభివృద్ధి చెందాలంటే హోటల్స్ రావాలని, షాపింగ్ మాల్స్ ఎవరైనా కట్టుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు. కమర్షియల్ ప్రాధాన్యత కన్నా, ప్రమోషన్ కు ప్రాధాన్యతను ఇవ్వాలని, మనం అనుకున్న విధంగా అందరూ కూడా ముందుకు నడవాలి అన్నారు. వెంటనే టెండర్లు పిలవాలని టూరిజం సెక్రటరీ అజయ్ జైన్ ను ఆదేశించారు. ప్రతి ఒక్క జిల్లాలో అవసరమైన రూమ్స్, హోటల్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. లేకపోతే భీమవరం వచ్చిన వాళ్ళు ఉదయం వచ్చి సాయంత్రం వెళ్ళిపోతారని ఒక్క రాత్రి కూడా బస చేయకపోతే ఆర్థిక అభివృద్ధి ఎలా జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. జిల్లాలో డ్రోన్స్ ద్వారా విద్యుత్తు లైన్ లు నిర్మాణం చేస్తున్నాం.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిఈ ఆలోచన వినూత్నంగా ఉంది అని జిల్లా కలెక్టర్ ను అభినందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. మొదటి రోజు బుధవారం కలెక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో డ్రోన్లు వినియోగంపై ముఖ్యమంత్రికి వివరిస్తూ, మా జిల్లాలో 45 డ్రోన్లను వ్యవసాయ సాగుకు వినియోగిస్తున్నామని, దీనితోపాటు ఎలక్ట్రికల్ లైన్ లు నిర్మాణానికి డ్రోన్లను పోల్ టు పోల్ వైర్ ను అందించడానికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీనివలన తక్కువ టైంలో విద్యుత్ లైన్ల నిర్మాణ పనులను పూర్తి చేయడానికి వీలవుతుందని తెలిపారు. ఇది చాలా వినూత్నంగా ఉందని, నేనెప్పుడూ వినలేదని జిల్లా కలెక్టర్ ను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ డ్రోన్లు ఏ శాఖ వినియోగించిన శిక్షణ, తయారీలపై అవగాహన కల్పించాలని సూచించారు.



## ఈ నెల 14న ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 'జాతీయ లోక్ అదాలత్'

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి**



కర్నూలు, నంది పత్రిక....ఈ నెల 14న ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 'జాతీయ లోక్ అదాలత్' నిర్వహించబడుతోందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. గురువారం స్థానిక కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయ సేవ సదన్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఈ నెల 14వ తేది నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ అంశం పై ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యూ ఢిల్లీ) మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (అమరావతి) వారి ఆదేశాల మేరకు, జిల్లా జడ్జి జి.కబర్ధి సూచనల ప్రకారం, ఈ నెల 14వ తేదీ (రెండవ శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని కోర్టులలో ఈ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు. కేసులను త్వరగా పరిష్కరించి, ప్రజలు సంతోషంగా ఇంటికి వెళ్లేలా చూడాలనే ఉద్దేశంతో మొత్తం 17 బెంచ్లను ఏర్పాటు చేశామన్నారు. చిన్నపాటి గొడవలు, రాజీ పడదగ్గ అన్ని క్రిమినల్ కేసులు, వైవాహిక వివాదాలు, ఇన్సూరెన్స్, బ్యాంక్ కేసులు, భార్యాభర్తల గొడవలు, మెయింటెనెన్స్ మరియు ఆస్తి పంపకాల వంటి కేసులు, ఆస్తి తగాదాల వంటి ఏళ్ల తరబడి సాగే కేసులను సీనియర్ జడ్జిలు మరియు అడ్వకేట్ల సమక్షంలో చర్చించుకుని, సామరస్యంగా పరిష్కరించుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కోరారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా న్యాయం చాలా త్వరగా దొరుకుతుందన్నారు. కోర్టు ఖర్చులు మరియు ఇతర వ్యయాలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. సాధారణంగా మనం ఏదైనా ఒక కేసును తీసుకుంటే, ఇరు పార్టీలలో ఒకరు మాత్రమే గెలుస్తారు. ఓడిపోయిన పార్టీ మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉంటుందని, కానీ లోక్ అదాలత్‌లో అలాంటి అవకాశం ఉండదన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దీనివల్ల మన తరమే కాకుండా, రాబోయే తరాల వారు కూడా ఆస్తిని లేదా ఇతర అంశాలను ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా అనుభవించవచ్చన్నారు. అందుకే, వివాదాల పరిష్కారానికి లోక్ అదాలత్ అనేది ఒక ఉత్తమ మార్గం అన్నారు. కాబట్టి, కక్షిదారులందరూ ఈ నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిమాన్విత తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమును సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ



కర్నూలు నంది పత్రిక.... ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు నందువెలసిన మహిమాన్విత తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమును సందర్శించి అమ్మవారి ఆశీస్సులు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ మరియు కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ, డోన్ టీడీపీ సీనియర్ నాయకులు రమణాచారి , రాఘవేంద్ర చారి తదితరులు పాల్గొనడం జరిగింది...

# ప్రకృతి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధికి కొత్త బాట..







నంద్యాల సిటీ బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక ) ఒకప్పుడు రసాయనిక ఎరువుల వాడకంతో అప్పుల పాలై, పంట దిగుబడి తగ్గడంతో సతమతమైన రైతులు ఇప్పుడు కొత్త ఆశలతో పురోగమిస్తున్నారు. నంద్యాల జిల్లా , చాగలమర్రి మండలం, చక్రవర్తులపల్లి గ్రామానికి చెందిన రైతు బి.జయరామిరెడ్డి గారు ఆదర్శవంతమైన ప్రకృతి వ్యవసాయం ద్వారా ఈ మార్పునకు శ్రీకారం చుట్టారు. తన 6 ఎకరల పొలంలో ఆయన సాధించిన విజయాలు, ఇప్పుడు తోటి రైతులకుస్ఫూర్తినిస్తున్నాయి.

**కష్టాల నుంచి ప్రకృతి మార్గానికి:** ప్రారంభంలో రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకంతో జయరాంరెడ్డి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధిక ఖర్చులు, భూసారం తగ్గడం, తక్కువ దిగుబడులు ఆయన్ని నిరాశలోకి నెట్టాయి. ఈ పరిస్థితుల్లో, 2016లో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (జ꠶ా) సిద్దయ్యగారు ఆయనకు ప్రకృతి వ్యవసాయం గురించి పరిచయం చేశారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత సుభాష్ పాలేకర్ గారు గుంటూరులో నిర్వహించిన తొమ్మిది రోజుల శిక్షణలో పాల్గొని బీజామృతం, ఘన, ద్రవ జీవామృతాలు మరియు ప్రకృతి వనరులతో కషాయాలు తయారీ, వాటి వినియోగంపై పూర్తి అవగాహన పొందారు. ఆ శిక్షణ ఆయన జీవితంలో ఒక మలుపు.

**అద్భుతమైన ఫలితాలు, ఆర్థికాభివృద్ధి:** ఆ సమయంలో జయరామిరెడ్డి గారు 1.75 ఎకరాలలో నిమ్మ ,సజ్జ సాగు చేస్తున్నారు. వరుస నష్టాల వల్ల నిమ్మ తోటను తొలగించలనుకున్నారు. అయితే సిఆర్పీ సిద్ధయ్య సూచనల ప్రకారం 2017లో, కేవలం ఒక నాటు ఆవుతో ప్రకృతి వ్యవసాయం మొదలుపెట్టారు. 200 నిమ్మ చెట్లకు ఒక్కొక్క చెట్టుకు 5కిలోల చొప్పున ఘన జీవామృతం వేశారు. అలాగే ప్రతి పది రోజులకు ఒకసారి ద్రవ జీవామృతం 50 లీటర్ల చొప్పున పిచ్చికారి చేశారు. పురుగు మరియు తెగుళ్ళ నివారణ కొరకు అగ్నాస్త్రం, బ్రహ్మాస్త్రం ఆరు లీటర్లు వాడారు. ఈ విధంగా పంటలపై ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించి అద్భుతమైన ఫలితాలు సాధించారు. కేవలం ₹50,000 పెట్టుబడితో, నిమ్మ పంట ద్వారా ₹3,36,000, సజ్జ పంట ద్వారా ₹4,000 ఆదాయం పొందారు.వినూత్న పద్ధతులు: ా−+తీఁఎవ వీశీఎవశ్రీ, 5-లేయర్ మోడల్, ాువీ మోడల్

ఆయన కేవలం నిమ్మ తోటలకే పరిమితం కాలేదు. 2018లో, 3 సెంట్ల విస్తీర్ణంలో 36×36 మోడల్‌ను (5-లేయర్ మోడల్) ప్రారంభించారు. ఇందులో మామిడి, జామ, బొప్పాయి, క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి వంటి దుంపలు, తీగజాతి, కూరగాయలు, ఆకుకూరలు, మొక్కలను సాగు చేస్తున్నారు. ఈ పంటలను తమ కుటుంబ అవసరాలకు ఉపయోగించుకుంటూ, మిగిలిన వాటిని గ్రామంలో ఉచితంగా పంపిణీ చేసి, ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి పెరిగేలా చేశారు.ఇప్పుడు, ఆయన "ఏటీఎం (ూఅఎ ఁఱఎవ వీశీఅవఎ) మోడల్" కూడా నిర్వహిస్తున్నారు. 25 సెంట్ల భూమిలో 10 రకాల కూరగాయలు, 5 రకాల ఆకుకూరలు, పూల మొక్కలు సాగు చేస్తూ, ప్రతి వారం ₹3,500 ఆదాయం పొందుతున్నారు. ఇది నిరంతరం ఆదాయాన్ని అందిస్తుంది.

**సమాజానికి సేవ:** 2019లో, తోటి రైతులకు సహకరించేందుకు ఆయన ఒక నాన్-పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ (ఎూవీ) దుకాణాన్ని ప్రారంభించారు. ఇక్కడ ఆయన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ధరకు అందిస్తూ, రసాయనిక వ్యవసాయం నుండి ప్రకృతి వ్యవసాయానికి మారడానికి రైతులకు సహాయం చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన అధికారులు, మొదట ఐసీఆర్పీ (×జ꠶ా)గా, ఆ తరువాత యూనిట్ ఇన్‌చార్జ్‌గా, ప్రస్తుతం జిల్లా మోడల్ మేకర్ ట్రైనీ (ఐవీమీ)గా పదోన్నతి కల్పించారు.

**భవిష్యత్ ప్రణాళిక:** ప్రస్తుతం ఆయన ఆరు ఎకరాల భూమిలో వివిధ పంటల సమగ్ర వ్యవసాయాన్ని చేస్తున్నారు. నాలుగు ఎకరాలలో పామ్ ఆయిల్, అరటి, మొక్కజొన్న, ఆకుకూరలు, పెసర్లు, అలసందలు, మినుములు, నువ్వులు వంటి పంటలను సాగు చేస్తు ఏటా ₹2,60,000 నికర ఆదాయం పొందుతున్నారు.

అదనంగా 1.75 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ మోడల్ అమలు చేస్తూ ప్రధాన పంటగా నిమ్మను సాగు చేస్తున్నారు. ఈ తోటలో మామిడి, జామ, సపోటా, సీతాఫలం, బొప్పాయి, నేరేడు, ఆముదం, పసుపు, చెరకు, బంతి పూల మొక్కలను సాగు చేస్తూ, ఏటా ₹3,60,000 నికర ఆదాయం పొందుతున్నారు. ఇదే కాకుండా ఆయన 25 సెంట్లలో ాువీ (ూఅఎ ఁఱఎవ వీశీఅవఎ) మోడల్ను ఏర్పాటు చేసి కూరగాయలు మరియు ఆకుకూరలను నిరంతరం ఉత్పత్తి చేస్తున్నారు. దీనితో పాటు డైరీ ఫామ్ నిర్వహిస్తూ, ఎరువుల కోసం ఆవులను పోషిస్తున్నారు. భవిష్యత్తులో మరింత భూమిని కౌలుకు తీసుకొని ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని, పాఠశాలలు, వసతిగృహాల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసి రసాయన రహిత ఆహారం గురించి పిల్లలకు అవగాహన కల్పించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. "రైతు జయరాంరెడ్డి కృషి, పట్టుదల, సమాజానికి లఆయన అంది స్తున్న సేవలు అందరికీ ఆదర్శం. ఆయన ప్రయాణం ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆర్థికంగా, పర్యావరణపరంగా నిలదొక్కుకోవచ్చని నిరూపిస్తోంది."

## వాహనాల షోరూముల్లో ఆర్టీవో అధికారులు తనికీలు.

**వాహనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠినచర్యలు.**

**జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శివారెడ్డి.**



నంద్యాల సిటీ బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణంలోని వివిధ వాహనాలు విక్రయించే షో రూముల్లో వాహనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి శివారెడ్డి హెచ్చరించారు.జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాహనాల షో రూముల్లో వాహనాలు అధిక ధరలకు విక్రయించకుండా తనికీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధం కారణంగా వాహనాలు అధిక ధరలకు విక్రయించకూడదని ముందస్తుగా అన్ని వాహనాల షో రూముల్లో అధికారులు తో తనికీలు నిర్వహించి రికార్డులు పరిశీలిస్తున్నామని అన్నారు.ప్రజలు ఒక విషయాన్ని గమనించాలని ఆర్టీవో అధికారులు ప్రజలతో స్నేహభావంతో ఉన్నారని,సమస్యలు ఎదురైతే నేరుగా కలిసి సమస్యలు పరిష్కారం చేసుకోవాలన్నారు.

# నగర ప్రగతికి పాటు పడ్డాం..!

**ఐదేళ్లలో అనేక మార్పులను తీసుకొచ్చాం - పౌరులుగా అభివృద్ధికి సహకారం కొనసాగిస్తాం**

**ముగిసిన పాలకవర్గ తుది సర్వసభ్య సమావేశం - సభ్యులకు సత్కారం, విందు, బ్యాగు కానుకలు - 2026-27 బడ్జెట్‌కు ఆమోద ముద్ర - 72 అజెండాలకు గ్రీన్ సిగ్నల్**



కర్నూలు నంది పత్రిక..... నగర ప్రగతికి గడిచిన ఐదేళ్లుగా ఎంతగానో పాటు పడ్డామని, ముస్ముందు సైతం నగరాభివృద్ధికి పౌరులుగా తమ వంతు సహకారం కొనసాగిస్తామని మేయర్ బి.వై. రామయ్య, కార్పొరేటర్లు ఉద్ఘాటించారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ అధ్యక్షతన తుది సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చివరి సమావేశం కావడంతో మేయర్, డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లకు అలాగే ప్రస్తుత పాలకవర్గం సభ్యులు ఎన్నికై అనారోగ్య కారణాలతో మృతి చెందిన గిప్సన్, అనివార్య కారణాలతో పదవి కోల్పోయిన కాశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు జ్ఞాపిక, బ్యాగును కమిషనర్ పి.విశ్వనాథ్ అందించారు. అలాగే పాలకవర్గ సభ్యులు, అధికారులు, పాత్రికేయులు విందు భోజనం ఆరగించారు.తొలుత 2026-27వ సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించారు. అనంతరం 72 అజెండా తీర్మానాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీధి దీపాలు, ఆక్రమణలు, వెండర్ జోన్లు, ట్రేడ్ లైసెన్స్ వంటి అంశాలపై చర్చించారు.సమావేశంలో డిప్యూటీ మేయర్లు సిద్దారెడ్డి రేణుక, నాయకల్లు అరుణ, అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ చిన్నరాముడు, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి నాగ ప్రసాద్ బాబు, ఇంచార్జ్ సిటి ప్లానర్, ఆర్‌ఓ జునైద్, వివిధ శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు సీజనల్ వ్యాధుల నివారణకు వ్యాక్సినేషన్ కార్యక్రమం

ములుగు జిల్లా బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక ) ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో పశువులకు సోకే సీజనల్ వ్యాధులను నివారించేందుకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచి ముసిని పెల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలోని పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించారు. పశువుల ఆరోగ్యం కాపాడటం మరియు రైతులకు నష్టం కలగకుండా చూడటం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వెటర్నరీ హెల్త్ అసిస్టెంట్ జోహార్ పశువులకు వ్యాక్సిన్లు అందిస్తూ పశువుల ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాతావరణ మార్పుల కారణంగా ఈ కాలంలో పశువులకు సీజనల్ వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందువల్ల ముందస్తు జాగ్రత్తగా వ్యాక్సినేషన్ చేయించడం చాలా అవసరమని ఆయన వివరించారు. పశువులకు సమయానికి టీకాలు వేయించడం వల్ల వివిధ రకాల అంటువ్యాధులు మరియు ఇతర అనారోగ్య సమస్యల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు.గ్రామ సర్పంచి ముసిని పెల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ పశువులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్యం బాగుంటేనే రైతులకు ఆదాయం కొనసాగుతుందని, అందువల్ల ప్రభుత్వం మరియు పశుసంవర్ధక శాఖ నిర్వహిస్తున్న ఇలాంటి వ్యాక్సినేషన్ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా పశువులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండటమే కాకుండా పాల ఉత్పత్తి మరియు పశు సంవర్ధక రంగం అభివృద్ధికి కూడా తోడ్పడుతుందని తెలిపారు. పశువుల ఆరోగ్యం కాపాడటం ద్వారా రైతులకు కలిగే ఆర్థిక నష్టాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ పశుసంవర్ధక శాఖ చేపడుతున్న ఇలాంటి ఆరోగ్య పరిరక్షణ చర్యలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా పశువుల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్తులు కోరారు.



# భూమా అంటేనే క్యాడర్ కు ధీమా



**శిరివేళ్ళ:(నంది పత్రిక),** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో మాజీ ఎంపీ భూమా నాగిరెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మీ రెడ్డి, మాజీ సర్పంచ్ కమత పుల్లారెడ్డి, టిడిపి యువ నాయకులు సత్తార్ నాగిరెడ్డి, ఎదుర్ల నాగ సురేష్ మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి అంటేనే కార్యకర్తలకు క్యాడర్ కు ఒక భూమా లాంటిదని బొమ్మ సేవలను కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మంచి గుర్తింపు కలిగినటువంటి పొలిటికల్ లీడర్ స్వర్గీయ శ్రీ భూమా నాయుడు గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భూమా దంపతుల ఆశయసాదనకు కృషి

## -ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 12, నంది పత్రిక** ఆళ్లగడ్డ అభివృద్దే ద్యేయంగా పనిచేసిన మా తల్లిదండ్రులు దివంగత నేత భూమా నాగిరెడ్డి, భూమా శోభా నాగిరెడ్డిల ఆశయ సాధన కోసం కృషి చేశానని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం దివంగత నేత భూమా నాగిరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా స్థానిక భూమా ఘాట్ లో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ భార్గవ్ రామ్ దంపతులు, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలు మాట్లాడుతూ మా నాన్న, అమ్మ లేని లోటు కార్యకర్తలు మాకు అండగాఉంటూ మమ్ములను చూసుకోవడం జరిగిందన్నారు. మాకు అండగా ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకి మేము జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. మా తండ్రి 10 వర్ధంతికి పెద్ద యత్తున సేవ కార్యక్రమాలు చేస్తామనీ, ఆయన ఆశయ సాధనలో భాగంగా ఆళ్లగడ్డను అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు. టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు పాల్గొన్నారు

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గంగుల అభిమానులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు:- గ్రామ నాయకులు



**శిరివెళ్ల (నంది పత్రిక ) :-** దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి గారి ఆశయాల సాధన కోసం ఆయన పాదాల చెంత 2011 మార్చి 12న పురుడుపోసుకున్న ప్రజల పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేడు 16 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శు భ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలకు ప్రజా ప్రతినిధులకు జగనన్న సైనికులకు గంగుల అభిమానులకు వెంకటాపురం గ్రామ సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి హృదయ పూర్వక ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.16 సంవత్సరాల ఈ ప్రయాణంలో అనేక పోరాటాలుఅనేక విజయాలుపోరాటాల మధ్య పుట్టిడ ప్రజల ఆశీర్వాదాలతో ఎదిగిన ప్రజా పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని వెంకటాపురం గ్రామ వైయస్సార్ పార్టీ నాయకులు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా గౌరవ మాజీ ఎంఎల్సి గంగుల ప్రభాకర్ రెడ్డి గారు ,ఆళ్ళగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల భిజేంద్ర రెడ్డి గారి తరుపున వెంకటాపురం పంచాయతీ వైయస్సార్ పార్టీ నాయకులుగా పార్టీ కార్యకర్తలకు అభిమానులందరికీ మరొకసారి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదానంతరం కేక్ కట్ చేసి వైఎస్ఆర్ అభిమానులకు పంచిపెట్టారు.

# ప్రభుత్వ కార్యాలయం లేని రోడ్డు భవనాల శాఖ

## ప్రభుత్వ అతిథి గృహంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీర్లు





**బనగానపల్లె మార్చి 12 నంది పత్రిక** బనగానపల్లె నియోజకవర్గం కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ రోడ్డు భవనాల శాఖ ఇంజనీర్లకు సొంత కార్యాలయం లేకపోవడంతో ప్రభుత్వ అతిథి గృహంలో విధులు నిర్వహిస్తూ పనులు కొనసాగిస్తున్నారు. గతంలో. బనగానపల్లెలో విధులు నిర్వహించే ఆర్ అండ్ బి డి ఇ, ఏఈలు పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన లో అప్పటి బ్రిటిష్ పాలనా కాలంలో 1920 లో నిర్మించిన భవనము లో విధులు నిర్వహించేవారు.అయితే కాలక్రమమున ఈ భవనము పూర్తిగా శిథిలావస్థకు చేరిపోవడంతో భయాందోళనతో ఆ శాఖకు చెందిన ఇంజనీర్లు అందులో విధులు నిర్వర్తించలేక ఖాళీ చేశారు. దీంతో వారు విధులు నిర్వర్తించేందుకు సొంత కార్యాలయం లేకపోవడంతోఎక్కడ విధులు నిర్వర్తించాలో అర్థం కాక తమ శాఖకు చెందిన అతిథి గృహంలో విధులు నిర్వహిస్తూ కాలం నెట్టుకొస్తున్నారు.

**బనగానపల్లె నియోజకవర్గం లో ముమ్మరంగా ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణ పనులు**

బనగానపల్లె నియోజకవర్గం కేంద్రంలో తూర్పు పడమర ఉత్తర దక్షిణ దిశల్లో ఆర్ అండ్ బి రహదారులన్నీ పాలవెల్లువలా మెరుస్తున్నాయి . రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తన సొంత నియోజకవర్గాన్ని గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దుతున్నారు. ఇందుకు కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని వెచ్చిస్తూ రహదారులన్నిటిని బాగు చేయిస్తున్నారు. గతంలో బనగానపల్లె కోవెలకుంట్ల, కోవెలకుంట్ల ఆళ్లగడ్డ బనగానపల్లె పసుపుల బనగానపల్లె పాణ్యం నందవరము చెరువు పల్లె తదితర గ్రామాల్లోని రహదారులన్నీ గుంతల మయమై వాహన చోదకులకు ఇబ్బంది పెట్టిన రహదారులు ఇప్పుడు మరమ్మతులకు నోచుకుని నూతన రహదారులుగా తీర్చిదిద్దబడి వాహన చోదకులు రెట్టింపు వేగంతో ప్రయాణించేలా సులభతరమైన ప్రయాణం చేసేలా రూపొందుకున్నాయి. బనగానపల్లె కోవెలకుంట్ల మరియు ఇంకొన్ని రహదారులలో పనులు కొనసాగు తున్నాయి. ఈ పనుల నిమిత్తము ఇంజ నీర్లు తమ విధులను నిర్వహిస్తున్నారు. అయితే ఈ ఇంజనీర్లు సమయానికి వచ్చి రోడ్డు పనులు కొనసాగే ప్రాంతానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ రోడ్డు పనులు ముగించుకున్న అనంతరము కార్యాలయానికి వచ్చి మిగతా పనులు చేయాలన్న కూర్చోవడానికి కార్యాలయం లేకపోవడంతో అతిథి గృహానికి వెళ్లి అక్కడే భోజనం చేసి తమ విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అధికారులకు సొంత భవనం నిర్మించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**మహానంది. మార్చి 12 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్,డాక్టర్ అరుణ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహానంది మండలం బుక్కాపురం గ్రామం సచివాలయం వద్ద చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ వినోద్ కుమార్, స్త్రీ ప్రసూతి మరియు సంతాన సాఫల్య నిపుణులు డాక్టర్ అరుణకుమారి, ఎముకలు కీళ్ల వ్యాధిని నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్ , గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమాభి, కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ పద్మ ప్రియాంక తదితరులు ఉచితంగా వైద్య సేవలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 300 మంది కి పైగ వైద్య సేవ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.





# మల్యాల వ్యవసాయ పరిశోధనా కేంద్రం సందర్శన.






**కేసముద్రం, మార్చి 12(నంది పత్రిక):**విద్యార్థుల్లో వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించేందుకు మండలం లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిత్రయాకాంతం గౌడ్ పర్యవేక్షణలో గురువారం ఆ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు మల్యాల లోని కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యానవన పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నేల పరీక్ష ప్రాధాన్యత, రసాయన ఎరువుల వినియోగాన్ని ఎలా తగ్గించాలి, సేంద్రియ వ్యవ సాయాన్ని ఎలా పెంపొందించాలనే అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. పర్యటనలో భాగంగా వ్యవసాయ నిపుణులు విద్యార్థులకు పంటల సాగులో నేల ఆరోగ్యం ఎంత ముఖ్యమో వివరించారు. సేంద్రియ ఎరువుల వినియోగం వల్ల పంటల దిగుబడి మెరుగుపడటంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ పర్యటనలో 8వ తరగతి విద్యార్థులతో పాటు మార్గదర్శక ఉపాధ్యాయులు అబ్దుల్ హాఫీజ్, సుభాష్ పాల్గొన్నారు. విద్యార్థులు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో నిర్వహిస్తున్న పలు ప్రయోగాలను ఆసక్తిగా పరిశీలించి నిపుణులను ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# ప్రజా ప్రతినిధుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కేసముద్రం పురపాలకవర్గం.



**కేసముద్రం, మార్చి 12(నంది పత్రిక):**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో బాగంగా ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ పథకాలపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ పాలకవర్గం పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్నతో పాటు వార్డ్ కౌన్సిలర్స్ ధరావత్ కిషోర్, పురం రాజమణి, పాయిరాల శరత్, కనుకల సుభద్ర, వేముల భారతి, మేకల శారద, తరాల వీరేష్, అగే రాము, భానోత్ అరుణ, భానోత్ విజయ, వల్లందాసు ఉమలు పాల్గొన్నారు.

# 19న తితిదే ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



**కర్నూలు ప్రతినిధి. మార్చి 12 . (నంది పత్రిక ):**శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరం, రెవెన్యూ కాలనీలోని శ్రీ భరతమాత మందిరం నందు ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు బ్రహ్మశ్రీ నంద్యాల హరినాధ శర్మచే ఉగాది పంచాంగ పఠనం, మల్లెల పెద్ద పుల్లారెడ్డి బృందంచే శ్రీ విష్ణు సహస్రనామ, లలితా సహస్రనామ పారాయణం, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్యానరును భరతమాత మందిరం సమూహదేవస్థానం కమిటీ ఆలయ కమిటీ అధ్యక్షులు సందడి మహేశ్వర్, ఉపాధ్యక్షులు ఎస్.వి.నారాయణరెడ్డి, కె. వసుంధరమ్మ, సహకార్యదర్శి ఎన్.చంద్రారెడ్డి, భరతమాత భక్తమండలి వై.లావణ్య, తులశమ్మ, కె.వేదవతి, టి.పద్మావతి, ఎస్.శకుంతలమ్మ, లీలావతి తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని భారతీయ కాలమాన, జ్యోతిష్యాస్త్రంపై అవగాహన కలిగించుకోగలరని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా వైఎస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

## వార్డు కౌన్సిలర్ కొమ్ము మధు కుమార్



**బేతంచెర్ల మార్చి 12 ( నందిపత్రిక)** బేతంచెర్ల పట్టణ పరిధిలో గల బుగ్గానిపల్లె గ్రామంలో, బేతంచెర్ల నగర పంచాయితి వార్డు కౌన్సిలర్ కొమ్ము మధుకుమార్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ 16 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, బుగ్గాని పల్లె గ్రామంలో, డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేశారు. మరియు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు పిట్టల మధు కుమార్, బట్టు రవి, అంబాపురం మద్దయ్య, వలి, తప్పేట జయన్న,విజయ్, రాజకుమార్,మౌలాలి,కల్లూరు శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు, సుధాకర్,సుబ్బరాయుడు,రాజు, నాగ మద్దయ్య,ఎల్లస్వామి, కంబయ్య, హరీష్,కొమ్ము రాజు మరియు వీరాభిమానులు పాల్గొని, జోహార్ వైస్సార్, జై జగన్, జై బుగ్గన అంటూ నినాదాలతో హోరెత్తించారు.

# నేడే (13 వ తేది) అన్నదాత సుఖీభవ మూడవ విడత మరియు పీఎం కిసాన్ 22 వ విడత నిధులను విడుదల..

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**వైఎస్సార్ బ్యూరో చీఫ్ కడప,మార్చి 12:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ఈ నెల13 వ తేదీన అన్నదాత సుఖీభవ మూడవ విడత మరియు పీఎం కిసాన్ 22 వ విడత నిధులను విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం మూడవ విడతకి సంబంధించి అర్హుడైన ప్రతి రైతుకి రూ. 4,000/-రూపాయలు మరియు పీఎం కిసాన్ 22 వ విడత క్రింద రూ. 2,000/-రూపాయలు వారి ఖాతాలలో జమ అవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామం సమీపంలోని మాదాల వారి గూడెం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని నిధులు విడుదల చేయడం జరుగుతుందని... అన్నదాత సుఖీభవ మూడవ విడత క్రింద జిల్లా లో... 36 మండలాల్లో 1,94,047 మంది అర్హులైన రైతులకు 77.62 కోట్ల రూపాయలు మరియు పీఎం కిసాన్ 22 వ విడత క్రింద రూ.36.08 కోట్ల.... మొత్తం 113.70 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమము అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా జరుగునని,అదే విధంగా రైతు సేవ కేంద్రాలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా నిధుల విడుదల కార్యక్రమం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

# భక్తులకు సేవే భగవంతునికి సేవ : గుజ్జుల గౌరీశ్వర నాయుడు.

## శ్రీశైలం పాదయాత్రలకు అల్పాహారం మజ్జిగ పంపిణీ.



**నందికొట్కూరు మార్చి 12 ( నంది పత్రిక)** శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి సేవలకు మరియు దర్శన భాగ్యం కొరకు ఎంతో భక్తితో కాలినడకన వెళ్లే భక్తులకు సేవ చేయడం అనేది మహాభాగ్యమని ఆ మల్లికార్జున స్వామి కి సేవ చేసినట్లు అని ఏపీ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ మరియు సీ డీలర్స్ అసోసియేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గుజ్జుల గౌరీశ్వర నాయుడు అన్నారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువులు మరియు పురుగుమందుల దుకాణం మరియు ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ వ్యాపారులు చిత్రాల వినోద్ కుమార్, చిత్రాల ఉపేంద్ర ల ఆధ్వర్యంలో కాలినడకన వెళ్లే కన్నడ భక్తులకు అల్పాహారం మరియు ఉచిత మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉచిత పంపిణీ సేవా కార్యక్రమానికి ఏపీ ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ మరియు సి డీలర్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు హాజరై పాల్గొని శ్రీశైలం వెళ్లే పాదయాత్రలకు అల్పాహారం మరియు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. కన్నడ పాదయాత్ర భక్తులకు వ్యాపారులు మరియు సేవా దృక్పథం కలిగిన వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భక్తులకు పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని గుజ్జుల గౌరీశ్వర నాయుడు అన్నారు. అదేవిధంగా భక్తులకు చేసే సేవ ఎంతో మహాభాగ్యమని దైవ దర్శనం కోసం వెళ్లే కన్నడ పాదయాత్రలకు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధం విజయ ఆనంద రెడ్డి, మాండ్ల వెంకటేశ్వర్లు, మాండ్ల నారాయణ, మాకు సాయి కృష్ణ, బోయ మాండ్ల వెంకటరమణ నాయుడు, నారాయణ శెట్టి, కురువ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి కేజీబివి లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ.

## - ప్రిన్సిపాల్ ఎస్ క్రిష్ణ బాయి






**కొత్తపల్లి - నంది పత్రిక :** కస్తూరిబా బాలిక విద్యాలయం (కే జి బి వి) లో ప్రవేశాల కోసం ఈ నెల 12 నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు, కొత్తపల్లె కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్ క్రిష్ణ బాయి గురువారం తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు, ఆరవ తరగతి 40 సీట్లు, ఏడవ తరగతిలో మూడు సీట్లు, 9వ తరగతిలో రెండు సీట్లు, ఇంటర్(ఎంపీసి) గ్రూప్ మొదటి సంవత్సరానికి 40 సీట్లు ఇంటర్(ఎంపిసి )రెండవ సంవత్సరానికి 25 చొప్పున ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. బడి బయట ఉన్నవారు డ్రాప్స్, తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రాధాన్యత కల్పిస్తామని అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు

# గేట్ వాల్ పైపులకు రేడియం స్టిక్కర్లు వేసిన పోలీసులు



**కేసముద్రం, మార్చి 12(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో వాటర్ గేట్ వాల్ పైపులు రోడ్డు మధ్యకు రావడంతో ప్రయాణీకులకు ఇబ్బందులు కలిగి ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు కేసముద్రం సిఐ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కుమార్ ల ఆదేశాల మేరకు బ్లూ కోర్ట్ సిబ్బంది రామకృష్ణ, రాంజీ కేసముద్రం విలేజి సర్వీస్ రోడ్డు పైన ఉన్న వాటర్ గేటు వాల్ పైపులకు రోడ్డు సేఫ్టీ లో భాగంగా రేడియం స్టిక్కర్లు అతికించారు. ఈ చర్య వలన రోడ్డుపైన వెళ్లే ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆళ్లగడ్డలో ఘనంగా వైఎస్ఆర్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 12, నంది పత్రిక** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకొని 16 వ వసంతంలో అడుగుపెట్టిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజంద్రారెడ్డి ఆదేశాల మేరకు గురువారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఎగురవేసి ఘనంగా ఆవిర్భావదినోత్సవం నిర్వహించారు. అనంతరం దివంగత నేత డా వైఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ గురించి వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు సింగం వెంకటేశ్వర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి డాక్టర్ శీలం సురేంద్రా రెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, పలచాని మల్లికార్జున్ రెడ్డి ,సునీల్, మాదం చెన్నయ్య, కౌన్సిలర్ నరసింహులు, గుర్రప్ప నర్సాపురం నాగేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి చింతకుంట్ల రాజారెడ్డి, శివ నాగిరెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## బనగానపల్లె లో ఘంటసాల గాన కచేరి : బిసి రాజారెడ్డి



**బనగానపల్లె మార్చి 12నందిపత్రిక** బనగానపల్లె పట్టణం బిసి గుర్రెడ్డి కాలనీ నందు ఈనెల 15వ తేదీన ఘంటసాల గాన కచేరి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు ఘంటసాల గాన కచేరి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రికలను బిసి రాజారెడ్డి గురువారం విడుదల చేశారు. 15వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు బిసి గుర్రెడ్డి కాలనీ లోని ప్రియదర్శిని స్కూల్ ఎదురుగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని , ముఖ్యంగా స్త్రీలకు ప్రత్యేక స్థలం కేటాయించామన్నారు. అభినవ ఘంటసాలగా గుర్తింపు పొంది లండన్ స్పిరిట్ ఆఫ్ ఘంటసాల అవార్డు పొందిన సుప్రసిద్ధ సినీ గాయకులు డి.ఎ.మిత్ర బృందం హైదరాబాద్ వారిచే గాన కచేరి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రముఖ గాయని జ్యోతి, గాయకుడు హబీబ్ లు కూడా హాజరవుతారన్నారు. అలాగే నెహ్రూ స్కూల్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో... అరుణ భారతి సభ్యులు బొబ్బల మహేశ్వరరెడ్డి, బలరామయ్య, జ్యోతిష్యం వెంకట్రాముడు, భరతుడు, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, టిఎన్ఆర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నిధులు వాడుకున్నామనే ఆరోపణలు అవాస్తవం.

### కలెక్టర్ కు వివరణలో పేర్కొన్న సర్పంచ్ ఏర్పుల సునీత.


COLLECTOR OFFICE
MAHABUBABAD DISTRICT

**కేసముద్రం, మార్చి 12(నంది పత్రిక):** ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ నిధులను స్వంతానికి వాడుకున్నారనే ఆరోపణ అవాస్తవమని గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత గురువారం జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వివరణలో పేర్కొన్నారు. సర్పంచ్ తెలిపిన వివరాల ప్రకారం ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో ఎనిమిది మంది సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో సిబ్బంది వేతనాలు ఇవ్వాలని, వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని తమకు జీతాలు ఇవ్వాలని కొద్దిరోజులుగా కోరుతున్నారు. దీంతో వారికి వేతనాలు ఇచ్చేందుకు ప్రయత్నించగా తమకు బ్యాంకు ఖాతాల సమస్య ఉందని, నగదుగా కావాలని కోరారని, 15వ ఆర్థిక సంఘం నిధుల్లోంచి జీతాలను చెల్లించే అవకాశం ఉందని, దాంట్లోంచి ఇవ్వాలని కోరగా, గ్రామ పంచాయతీ కార్యదర్శిని అడిగి నోట్ ఫైల్ ద్వారా సిబ్బంది వేతనాలను డ్రా చేశామని తెలిపారు. డ్రా చేసిన డబ్బులను సిబ్బందికి వేతనాలు చెల్లించామని, అంతేకాని గ్రామ పంచాయతీ నిధులను వాడుకున్నామనే ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. విద్యావంతురాలుగా వెనుకబడిన తరగతుల మహిళగా రాజకీయాల్లో రాణిస్తున్న తనను ఎదుర్కోలేని కొంతమంది వ్యక్తులు ఈ నిధుల వ్యవహారాన్ని తప్పుగా చిత్రీకరించి, దీన్ని ఆసరాగా చేసుకొని అవాస్తవాలను ప్రచారం చేస్తూ తన గౌరవానికి ఆటంకం కలిగిస్తున్నారు. కావున ఈ విషయాన్ని పరిశీలించాలని కలెక్టర్ ను కోరారు.

## ముగ్గురు హోంగార్డులకు కాంట్రిబ్యూషన్ మరియు వెల్ఫేర్ ఫండ్ చెక్కులు అందజేసిన... ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ .





**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు హోం గార్డ్స్ కాంట్రిబ్యూషన్ , వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎఆర్ అడిషనల్ ఎస్పీ కార్యాలయంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ బాధిత హోంగార్డులకు గురువారం అందజేశారు.హోం గార్డ్స్ కాంట్రిబ్యూషన్ మరియు వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరైన మొత్తం రూ. 4,04,999/- విలువైన చెక్కులను ముగ్గురు హోంగార్డ్ లకు అందజేశారు. ఆదోని యూనిట్ కు చెందిన హోంగార్డు సయ్యద్ హాజరత్ మున్నా పదవీ విరమణ పొందిన సంధర్బంగా రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. కర్నూలు యూనిట్ కు చెందిన మహిళా హోంగార్డు రాఘవేంద్రమ్మ మృతి చెందిన సంధర్బంగా ఈమె కుమార్తె మౌనిక కు రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. పత్తి కొండ యూనిట్ కు చెందిన హోంగార్డు అయూబ్ కు మెడికల్ గ్రాంట్ క్రింద 4,999 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు డీ.ఎ.స్పీ. కె.వి.వి.స్.వి. ప్రసాద్ , జూనియర్ అసిస్టెంట్ కె. మాధవి రాణి , ఎ.ఆర్. ఎస్.ఐ లు కాంత రెడ్డి, ఎం.మహేశ్వరయ్య , పోలీసు సిబ్బంది మరియు హోం గార్డ్స్ పాల్గొన్నారు.

## టెన్త్ లో మంచి మార్కులు సాధించాలని సరస్వతి పూజా నిర్వహణ.



**బేతంచెర్ల మార్చి 12 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు,ఈ మార్చి నెల 16 నుండి ప్రారంభ మవుతున్న 10 వ తరగతి పరీక్షలలో, మంచి మార్కులు రావాలని, ఆర్ఎస్.రంగాపురం గ్రామ పరిధిలో ఉన్న ప్రముఖ వైష్ణవ క్షేత్రం శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో గురువారం, సరస్వతి మాతకు పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఉపకమీషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు, వేదంపండితులు, అధ్యాపక బృందం, దేవస్థానం అధికారులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు అందజేశారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ దేవస్థానంలో సరస్వతీ మాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.



## మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కొండమడుగుల శ్రీనివాస్ రెడ్డి తండ్రి.కొండమడుగుల సాంబిరెడ్డి గత రాత్రి అనారోగ్యంతో మృతి చెందారని విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, ఆయన వెంట శ్రీకాంత్ రెడ్డి, బూసిరెడ్డి, సురా రామ, భూమ వేణుగోపాల్ రెడ్డి, ఉన్నారు.

## జిపి నిధుల దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

### ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రమిచ్చిన గ్రామ ప్రజలు.



**కేసముద్రం, మార్చి 12(నంది పత్రిక):**గ్రామ అభివృద్ధికి వచ్చిన నిధులను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఉప్పరపల్లి గ్రామ నాయకులు, ప్రజలు ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి నూతనంగా వచ్చిన సర్పంచ్ ఏర్పుల సునీత, ఉప సర్పంచ్ ఆవుల అయిలయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ లు కలిసి గ్రామ పంచాయతికి ఫిబ్రవరి, మార్చిలో గ్రామ అభివృద్ధి కొరకు రూ.14 లక్షల 70 వేల నిధులు వచ్చాయని, ఈ నిధులను సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కలిసి గ్రామానికి ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండానే సుమారుగా రూ.10 లక్షల 25 వేలను గ్రామ ప్రజలకు, గ్రామ పాలక మండలికి తెలియకుండా దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అధికారులు స్పందించి సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిలపై గ్రామ అభివృద్ధికి వచ్చిన నిధులను దుర్వినియోగం చేసినందుకు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.


## పాపపు సొమ్ము కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

### సమాజంలో పెరుగుతున్న కల్తీపై ఆందోళన




**పోరుమామిళ్ల, మార్చి12 (నంది పత్రిక )**నేటి సమాజంలో కల్తీ సమస్య రోజురోజుకు పెరుగుతూ ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతోంది. పాలు, నూనె, ఫుడ్ పదార్థాలు, సిగరెట్లు, మటన్, చికెన్, కోడిగుడ్లు వంటి అనేక వస్తువుల్లో కల్తీ జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు ప్రతిరోజూ వినియోగించే ఆహార పదార్థాల నుంచి డీజిల్, పెట్రోల్ వరకు కూడా కల్తీ జరుగుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిత్యావసర సరుకులు కొనుగోలు చేసే దుకాణాల్లో కూడా అనేక వస్తువులు కల్తీ మయంగా ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మద్యం షాపులు, టీకాఫీ దుకాణాలు, మార్కెట్లో అమ్మే పాలు, పెరుగు వంటి వాటిలో కూడా కల్తీ జరుగుతోందని ప్రజలు వాపోతున్నారు. కొందరు అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తమవుతోంది.పాల కల్తీ విషయంలో కూడా తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. కొందరు పాలలో పెద్ద మొత్తంలో నీరు, యూరియా వంటి రసాయనాలు కలుపుతున్నారని సమాచారం వెలువడుతోంది. ఇప్పటికే కడప జిల్లాలో పాలలో కల్తీ జరుగుతోందని పలుమార్లు ప్రచారం మాధ్యమాలలో వార్తలు వచ్చినప్పటికీ సంబంధిత అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.ఇటీవల రాజమండ్రిలో వెలుగులోకి వచ్చిన కల్తీ పాల ఘటన తీవ్ర కలకలం రేపింది. ఆ ఘటనలో ఐదుగురు మృతి చెందగా మరో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా మారినట్లు సమాచారం. ఈ కల్తీ పాల దందా ఇతర ప్రాంతాల్లో కూడా కొనసాగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు మరియు పోలీసులు తక్షణ చర్యలు తీసుకుని కల్తీ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తరచుగా తనిఖీలు నిర్వహించి కల్తీ రాయుళ్లను కట్టడి చేయాలని వారు కోరుతున్నారు.

## బాలికల ఆరోగ్య రక్షణకే హెచ్ టీవీ టీకా.. డాక్టర్ గంగాధర్



**జూపాడుబంగ్లా :మార్చి : 12: (నంది పత్రిక)** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాలు వయసుగల ఆడపిల్లలకు హెచ్ పి వి వ్యాక్సిన్ అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ బాలికలకు భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా అరికట్టేందుకు హెచ్ పి వి వ్యాక్షన్ టీకా వేస్తున్నట్లు తెలిపారు. 14 ఏళ్ల బాలికలకు ఉచితముగా టీకా అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకువెళ్లి టీకా వేయించుకోవాలని కోరారు. భవిష్యత్తులో మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ ముప్పును నివారించడంలో ఈ టీకా రక్షణ కవచములా పనిచేస్తుందని ఆరోగ్యమంతమైన సమాజ నిర్మాణానికి ఈ టీకా ఎంతో ద్రోహదపడుతుందని అన్నారు. అర్హులైన బాలికలందరూ తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని తల్లిదండ్రులు కూడా ఈ విషయంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ షేక్ వాహబ్, హెల్త్ సూపర్వైజర్ విజయ లక్ష్మమ్మ , ఏఎన్ఎం దొరకమ్మ, ఎమ్మెల్యే హెచ్ పి రాజకుమార్, ఫార్మసిస్ట్ వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ చెంచన్న, ఆశా కార్యకర్తలు బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు శుభవార్త 13న ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు



**న్యూఢిల్లీ, మార్చి 12: తెలంగాణ స్టేట్ ( నంది పత్రిక రామన్న)** దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద మరో విడత నిధులు విడుదల కానున్నాయి. రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం కింద మార్చి 13న 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఉపశమనం లభించనుంది.ఈ విడతలో సుమారు 9.32 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.2 వేల చొప్పున నేరుగా జమ కానున్నాయి. రైతులకు వ్యవసాయ పెట్టుబడులు, విత్తనాలు, ఎరువులు మరియు ఇతర సాగు అవసరాలకు ఆర్థిక సహాయం అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. నిధులు విడుదలైన వెంటనే రైతుల ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ విధానం ద్వారా జమ అవుతాయి.ఈ విడత నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.19 వేల కోట్లను కేటాయించింది. దీంతో రైతులు వ్యవసాయ పనులకు అవసరమైన ఖర్చులనునిర్వహించు కునేందుకు కొంతవరకు ఉపశమనం పొందనున్నారు. ముఖ్యంగా చిన్న మరియు సన్నకారు రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోంది.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2019లో ప్రారంభించింది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు సంవత్సరానికి మూడు విడతలుగా రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నిధులు జమ కావడం వల్ల పారదర్శకత పెరిగి రైతులకు త్వరితగతిన ఆర్థిక సహాయం అందుతోంది.మార్చి 13న నిధులు విడుదల కానుండటంతో దేశవ్యాప్తంగా రైతులు తమ ఖాతాల్లో డబ్బులు జమ కావాలని ఆసక్తిగాఎదురుచూస్తున్నారు. ఈ పథకం రైతుల వ్యవసాయ కార్యకలాపాలకు తోడ్పడటంతో పాటు వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందని అధికారులు తెలిపారు.

## “జగన్ పై అచంచల విశ్వాసండ వైఎస్ఆర్సీపీ జెండా ఎగురవేసిన నాయకులు”

### జగన్‌తోనే మా ప్రయాణం.



**వెలుగోడు, మార్చి 12 నంది పత్రిక:** వెలుగోడు పట్టణంలో స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు గురువారం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు వెలుగోడు మండలం మరియు పట్టణ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి, ఎం. ఇలియాస్ ఖాన్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని అన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు ప్రజలకు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు మరింత కట్టుబాటుతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్, తిరుపం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మండల యువ నాయకులు షంషీర్ అలీ ఖాన్, వంగల నాగేశ్వర్ రెడ్డి, రామ్ సుబ్బారెడ్డి తదితర మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత హెచ్ పి వి టీకా కార్యక్రమం ప్రారంభం ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా: బద్వేల్ ఏఎంసి చైర్మన్ సుప్రజ



**పోరుమామిళ్ల, మార్చి 12 (నంది పత్రిక):** బాలికల ఆరోగ్య రక్షణకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఉచిత హెచ్ పి వి టీకా కార్యక్రమం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఆడబిడ్డలను సర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు బద్వేల్ ఏఎంసి చైర్మన్ సుప్రజ తెలిపారు. దేశ భవిష్యత్తును నిర్మించే ఆడబిడ్డల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఆమె పేర్కొన్నారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దార్శనిక నాయకత్వంలో ఆరోగ్య భారత్ లక్ష్యంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతోందని అన్నారు. ఈ టీకా కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో సర్వికల్ క్యాన్సర్ వంటి వ్యాధుల ముప్పు తగ్గి, అనేక మంది ప్రాణాలు కాపాడబడతాయని తెలిపారు. ఇంట్లో 1415 సంవత్సరాల బాలికలు ఉన్న తల్లిదండ్రులు సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచిత హెచ్ పి వి టీకా ఇప్పించాలని ఆమె ప్రజలను కోరారు. సర్వికల్ క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు చిత్తా రవిప్రకాశ్ రెడ్డి, యనమల సుధాకర్, డాక్టర్ సాధు వెంకటేష్, లకిడి జయరాం, శివతో పాటు వైద్య సిబ్బంది, మహిళా డాక్టర్లు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**బనగానపల్లె మార్చి 12 నంది పత్రిక** వైఎస్ఆర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారము ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో పార్టీకి చెందిన మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు వైసీపీ జెండాలు ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారుబనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్సీపీ పార్టీ జెండాను ఎగురవేశారు.వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరిపారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూవైయస్సార్ ఆశయ సాధన కోసమే వైయస్సార్ పార్టీ ని మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి స్థాపించారని పార్టీని స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో కష్టాలను,ఎన్నో సవాళ్లను అధిగమించి నేడు 15 వసంతాలు పూర్తి చేసుకొన్న పార్టీ వైఎస్సార్సీపీ పార్టీ అని అన్నారు వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో నిత్యము ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్సీపీ పార్టీ అని గడిచిన 15 ఏళ్లలో ఎన్నో సవాళ్లను అధిగమించి అధికారం చేపట్టి రాష్ట్రాభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించి రాష్ట్ర చరిత్రలో చెరగని ముద్ర వేసిన పార్టీ వైసీపీ అని. అయితే గత రెండు సంవత్సరాల నుంచి కూటమి ప్రభుత్వము అప్రజాస్వామిక విధానాలతో,అన్యాయంగా వైఎస్సార్సీపీ శ్రేణుల పై అక్రమ కేసులు బనాయిస్తున్నదని అధికార పార్టీ వత్తిళ్లను తట్టుకొని ,అక్రమ కేసులకు భయపడకుండా వైయస్సార్ పార్టీ జెండాను మోస్తున్న ప్రతి వైఎస్సార్సీపీ నాయకునికి,కార్యకర్తకు సెల్యూట్ అని మాజీ ఎమ్మెల్యే అన్నారు

**రాబోయేది మన వైఎస్సార్సీపీ ప్రభుత్వమే.** రాబోయేది వైఎస్ఆర్సిపి పార్టీ అని వైఎస్సార్సీపీ శ్రేణుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన ప్రతి ఒక్క కూటమి నాయకులకు తిరిగి వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం అని రామిరెడ్డి అన్నారు.2029 ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వైఎస్సార్సీపీ పార్టీ విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



# ఉపాధి పనుల్లో శ్రామికుల సంఖ్యను పెంచాలి డ్వామా పీడీ సూర్యనారాయణ





## మండలంలో రూ.6672 రికవరీ

## హార్టికల్చర్ వల్ల కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించాలి

## పనులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించిన ఫీల్డ్ అసిస్టెంట్లపై ఆగ్రహం

## పనితీరు మార్చుకోకపోతే శాఖపరమైన చర్యలు

**మహానంది మార్చి 12 (నంది పత్రిక):-** ఉపాధి హామీ పనుల్లో శ్రామికుల సంఖ్యను పెంచాలని,ఇచ్చిన లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని డ్వామా పీడీ సూర్యనారాయణ పేర్కొన్నారు.గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని వెలుగు కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద గ్రామాలలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు.మహానంది మండలంలో 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసిన పనులను గ్రామాల వారిగా విచారణ జరిపారు.ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల్లో శ్రామికుల సంఖ్యను పెంచాలన్నారు.పనులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.ఆయన మాట్లాడుతూ 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో 10021 వర్కులు జరిగాయన్నారు.మండలానికి మొత్తం ఉపాధి హామీ పథకం పనుల కింద 7 కోట్ల 87 లక్షలు పనులను నిర్వహించడం జరిగిందన్నారు.అబ్బీపురం, బొల్లవరం, బుక్కాపురం, తమ్మడపల్లె గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆశించిన స్థాయిలో పని చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.2025-26 ఏడాదికి మహానంది మండలంలో ఇచ్చిన లక్ష్యం మేరకు పనులు కల్పించకపోవడంపై ప్రశ్నించారు.పనులు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు.ఇచ్చిన లక్ష్యాలను 15 రోజుల్లోగా పూర్తి చేయాలని లేకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.మండలం మొత్తం మీద రూ.6672 ఆదేశించామన్నారు.పనులు ఏమి జరుగుతున్నాయని , ఏఏ దశలలో ఉన్నాయని అధికారులు సూపర్ విజిట్స్ చేయడం లేదన్నారు.ఉపాధి హామీ పథకం కింద మంజూరైన మొక్కలను సరిగా పట్టించుకోవడం లేదన్నారు.రైతులకు హార్టికల్చర్ వల్ల కలిగే ఉపయోగాలు సమావేశాలు జరిపి తెలియజేయాలన్నారు. అనంతరం మండలంలోని వివోఏలు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని వినతిపత్రం అందజేశారు.డివివో పరమేశ్వరుడు ,ఏవివో రాజశేఖర్ రెడ్డి,క్లస్టర్ ఏపీడీ సాంబశివరావు, ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో మల్లికార్జున,ఈసీ సోమశేఖరుడు,పంచాయతీ రాజ్ శాఖ ఏఈ వెంకటరాముడు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీస్ సంస్థ 90 సంవత్సరాలైన సందర్భంగా అన్నదాన కార్యక్రమం.

### ఓం శాంతి బ్రహ్మకుమారిస్ సంస్థ



**బేతంచెర్ల మార్చి 12 (నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో గురువారం శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆస్పత్రి ) నందు ఓం శాంతి బ్రహ్మ కుమారీస్ సంస్థ 90 సంవత్సరాలలైన సందర్భంగా, బ్రహ్మ కుమారీస్ సంస్థ కు అనుబంధ సంస్థ అయిన రాజ యోగ ఎడ్యుకేషన్ & రీసెర్చ్ ఫౌండేషన్ లో, వైద్య విభాగం,సమాజ సేవ విభాగంల, సహకారంతో గర్భిణీలకు,చికిత్స నిమిత్తంఆస్పత్రికి వచ్చిన వారికి అన్నప్రసాద వితరణ కార్యక్రమంను బేతంచెర్ల లయన్స్ క్లబ్ సభ్యులు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ వి.సాగరిక,ఓం శాంతి బ్రహ్మకుమారిస్ సంస్థ సభ్యులు,అధ్యక్షులు సూరా మధు సుధాకర్ రెడ్డి, వలిబాష, వన్నూరు సాహెబ్,శ్రీకాంత్,కేశాలు నాయుడు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పర్యటన విజయవంతం చేయండి

### తెదేపా యువ నాయకుడు నాగవనపల్లి మంజు నాయక్



**అమరాపురం నంది పత్రిక న్యూస్ మార్చి 12:** మండలంలో నేడు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం మూడో విడత డబ్బులను రేపు సీఎం చంద్రబాబు నాయుడు రైతుల ఖాతాలో జమ చేయనున్నారు. కావున దీన్ని పురస్కరించుకుని నేడు అనగా 13/3/2026 తేదీన 3 గంటలకు అమరాపురం మండలం వి అగ్రహారం సర్పంచ్ ధనుంజయ ఇంటి వెనకాల తోటలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ హాజరవుతున్నారని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగవనపల్లి మంజునాథ్ తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ కుటుంబ సభ్యులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అలానే ముఖ్య గమనిక అమరాపురం తెలుగుదేశం పార్టీ లీడర్లు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ మధ్యాహ్నం రెండు గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గరకు రావాలని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జతలో అందరూ కలిసి వి అగ్రహారంలో జరిగే పిఎం కిసాన్ కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# పీహెచ్డీ సాధించడం తపస్సు లాంటిది.



పీహెచ్డీ సాధించిన రామకృష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి.



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక )** పీహెచ్డీ సాధించడం తపస్సులాంటిదని కంప్యూటర్ సైన్స్ హెచ్ ఓడి యూ. వి.ఎస్.కుమార్ పేర్కొన్నారు. శ్రీ రామకృష్ణా డిగ్రీ కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి ప్రతిష్టాత్మకమైన పిహెచ్డి పట్టాను పొందిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని, కళాశాల ప్రాంగణంలో ఘనంగా సన్మాన మహోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తిగత విజయాన్ని మాత్రమే కాకుండా, కళాశాల యొక్క విద్యా ప్రమాణాలను మరియు పరిశోధనా పటిమను చాటిచెప్పే విధంగా సాగింది. కార్యక్రమ ప్రారంభశీ సభ మర్యాదపూర్వక పరిచయ వాక్యాలతో ప్రారంభమైంది. విద్యావంతులు, మేధావులు మరియు అధ్యాపక లోకం సమక్షంలో అతిథులు ఆసీనులైనారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. కళా సంప్రదాయాలను గౌరవిస్తూ నిర్వహించిన ఈ ప్రదర్శన కార్యక్రమానికి ఒక ఆధ్యాత్మిక మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తీసుకొచ్చింది. కళాశాల చైర్మన్ రామకృష్ణ రెడ్డి , విద్యా సంస్థల సెక్రటరీ ఎ. విజయకుమారి ప్రిన్సిపాల్ ఖదీఎ సుబ్బయ్య , డీన్ ఆఫ్ అకాడమిక్స్ ా ా ప్రగతి బోధన మరియు బోధనేతర సిబ్బంది అందరూ కలిసి డాక్టర్ జి. హేమంత్ రెడ్డి ని శాలువాలు, పూల దండలు మరియు పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ప్రతి విభాగం ప్రత్యేకంగా ఐతీ.హేమంత్ రెడ్డి కృషిని కొనియాడుతూ సన్మానం చేయడం విశేషం. ఈ సందర్భంగా సహచర అధ్యాపకులు తమ డైరెక్టర్ విద్యా ప్రయాణాన్ని స్మరించుకున్నారు.

**యు.వి.ఎస్ కుమార్ (కంప్యూటర్ సైన్స్ హెచ్.ఓ.డి):** కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి యు.వి.ఎస్ కుమార్ గారు మాట్లాడుతూ.. "పిహెచ్డి సాధించడం అనేది ఒక తపస్సు వంటిది. నిరంతర శ్రమ, సహనం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. హేమంత్ రెడ్డి గారు తన విధులను నిర్వర్తిస్తూనే, పరిశోధనపై పట్టు సాధించి ఈ స్థాయికి చేరుకోవడం మా అందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు.

**వెంకటరావు గారు:** కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ డిపార్ట్మెంట్ సీనియర్ అధ్యాపకులు వెంకటరావు గారు మాట్లాడుతూ.. విద్యా రంగంలో డాక్టరేట్ పట్టా అనేది అత్యున్నత గౌరవమని, హేమంత్ రెడ్డి గారి ఈ విజయం కళాశాల ప్రతిష్టను మరింత పెంచిందని అభినందించారు. డా. లలిత సరస్వతి ( తెలుగు అధ్యాపకులు) గారు మాట్లాడుతూ పిహెచ్డి వచ్చిందంటే ఆయన ప్రత్యేకించి ఒక విషయం గురించి పూర్తి అవగాహన కలిగి ఉంటారు అలా ఉంటే పిల్లలకు కూడా ఏదైనా పూర్తిగా చెప్పడానికి అవకాశం ఉంటుంది అని తెలియజేశారు. మనందరికీ హేమంత్ సార్ గారు ఒక మార్గదర్శకంగా నిలిచారు. ఆయనను చూసి మీరు కూడా ఆయనలాగే ప్రేరణ పొందాలి. ఇది చాలా కష్టమైనది ఎన్నో సమస్యలు ఇబ్బందులు ఒడిదుడుకులు అన్నీ ఎదిరించి మన గమ్యాన్ని మనం చేరుకోవాలి అని తెలియజేశారు. హేమంత్ గారి గెలుపును చూసి చైర్మన్ ప్రొఫెసర్ జి .రామకృష్ణారెడ్డి గారు మరియు విజయకుమార్ మేడంగారు అలాగే ప్రగతి మేడం గారు ఎంత సంతోషంగా ఉన్నారు అని తెలియజేశారు. రత్న రామి రెడ్డి గారు మాట్లాడుతూ హిమంత్ రెడ్డి గారికి అభినందనలు తెలియజేశారు .గత 15 సంవత్సరాల నుంచి మేము అతని దగ్గరగా చూస్తున్నాము. కళాశాలకు ఎంతో సహకరించారు ముందుగా ఆయన ఒక మంచి ఉపాధ్యాయుడు ఎంతోమందికి తన విద్యను నేర్పించారు మరియు ఆయనకున్న సాంకేతికత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం గా మార్చారు అతను నిజమైన నాయకుడు మరియు ఎటువంటి సమస్యకైనా పరిష్కారం కనుగొనగలడు. ఇలాంటి సహకారం ఇంకా ఎంతో సహకారం కళాశాలకు అందజేయాలని భావిస్తున్నాను అని తెలియజేశారు.

**సుబ్బయ్య ( ప్రిన్సిపాల్)** కళాశాల ప్రిన్సిపల్ కే. బి .వి.సుబ్బయ్య గారు మాట్లాడుతూ హేమంత్ రెడ్డి గారు కళాశాల ప్రారంభంలో పీజీ చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చేవారు ఆయన అప్పటినుంచి తన పిహెచ్డి చేయాలనే కోరిక కలిగి ఉన్నారు అది ఇప్పటికి నెరవేరింది. పీహెచ్డీ చేయడం ద్వారా మనకంటూ ఒక హోదా వ్యక్తిత్వ గుర్తింపు అలాగే మనం ఉన్న ప్రాంతానికి మనం చేసే ప్రతి వృత్తికి కూడా ఒక గుర్తింపు అనేది వస్తుందని తెలియజేశారు.

**ప్రగతి మేడమ్ ( డీన్ ఆఫ్ అకాడమిక్స్) మనోగతం:**

ఈ కార్యక్రమంలో ప్రగతి మేడమ్ ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ఆమె మాట్లాడుతూ.. "డాక్టర్ జి. హేమంత్ రెడ్డి కి భాగస్వామిని కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆయనకు చదువు పట్ల, పరిశోధనల పట్ల ఉన్న మక్కువ మా కుటుంబానికి స్ఫూర్తిదాయకం. నేను భవిష్యత్తులో ఏ రంగంలోనైనా ముందుకు సాగడానికి ఆయన ఇచ్చే మద్దతు వెలకట్టలేనిది. ఈ విజయం ఆయన కష్టానికి దక్కిన సరైన ప్రతిఫలం" అని భావోద్వేగంగా పంచుకున్నారు.

**కళాశాల చైర్మన్ సందేశం మరియు పరిశోధనా కేంద్రంపై పిలుపు:** కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ + రామకృష్ణ రెడ్డి ప్రసంగిస్తూ.. తన కుమారుడు డాక్టర్ జి. హేమంత్ రెడ్డి ఈ అరుదైన మైలురాయిని చేరుకోవడం తండ్రిగా తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చైతన్య కళాశాల యాజమాన్యానికి మరియు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యంగా, అధ్యాపకులను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు: "మన కళాశాలలో అత్యాధునిక పరిశోధనా కేంద్రం అందుబాటులో ఉంది. అధ్యాపకులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలి. కేవలం బోధనకే పరిమితం కాకుండా, కొత్త విషయాలను కనుగొనే దిశగా అడుగులు వేయాలి. పరిశోధనలు చేసే ప్రతి ఒక్కరికీ కళాశాల యాజమాన్యం నుండి పూర్తి స్థాయి ఆర్థిక మరియు నైతిక మద్దతు ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.

**డాక్టర్ జి. హేమంత్ రెడ్డి కృతజ్ఞతా ప్రసంగం:**

**చివరగా, సన్మాన గ్రహీత డాక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ..** సభకు నమస్కారం. గౌరవనీయులైన చైర్మన్ , ప్రిన్సిపాల్ , నా తోటి అధ్యాపక మిత్రులకు, నా కుటుంబ సభ్యులకు మరియు ఇక్కడికి విచ్చేసిన నా ప్రియతమ విద్యార్థులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.ఇంపాక్ట్ ఆఫ్ జీరో మూమెంట్ ఆఫ్ ట్రూత్ ఆన్ బ్రాండ్ క్వాలిటీ,ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టూ ె ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్ ఇన్ రాయలసీమ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే అంశం చైతన్య యూనివర్సిటీ, వరంగల్ లోని వాణిజ్య శాస్త్రంలోని ప్రొఫెసర్ పి. రాజేందర్ గారి పర్యవేక్షణ లో పరిశోధనగాను పి హెచ్ డి రావడం జరిగింది అని, ఈ అధ్యయనం ప్రధానంగా రాయలసీమ ప్రాంతంలోని ప్రజలు ఎలక్ట్రానిక్ వస్తువులను కొనే ముందు ఇంటర్నెట్లో చూసే సమాచారం ఆయా కంపెనీల బ్రాండ్ విలువపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతుందో వివరిస్తుంది. నేను సాధించిన ఈ పట్టా అనేది మా తండ్రిగారైన ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి గారికి అంకితం చేస్తున్నానని తెలియజేశారు. "ఈ పిహెచ్డి పట్టా నా ఒక్కడిది కాదు, ఇది మన శ్రీ రామకృష్ణ కళాశాల కుటుంబం అందరిది. ఈ ప్రయాణంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను. ప్రతి అధ్యాపకుడు కనీసం ఒక అంశంపై పరిశోధన చేయాలని, అది విద్యార్థులకు మరియు సమాజానికి ఎంతో మేలు చేస్తుందని" కోరారు.

ఈ రోజు నా మెడలో ఉన్న ఈ శాలువా, నా చేతిలో ఉన్న ఈ సన్మాన పత్రం కేవలం ఒక పట్టాకు సంబంధించినవి కావు; ఇవి గత కొన్ని ఏళ్లుగా నేను చేసిన కృషికి, మీరు చూపిన నమ్మకానికి ప్రతిరూపాలు. నిజం చెప్పాలంటే, పిహెచ్డి అనేది ఒక డిగ్రీ మాత్రమే కాదు, అది ఒక నిరంతర అన్వేషణ. ఈ ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి, మరెన్నో రాత్రులు నిద్రలేని గడిచాయి. కానీ, ఆ కష్టమంతా ఈ రోజు మీ అందరి ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం ముందు చాలా చిన్నదిగా అనిపిస్తోంది.

నేను ఈ వేదిక ద్వారా నా తోటి అధ్యాపక మిత్రులకు ఒక ముఖ్యమైన విషయాన్ని చెప్పాలనుకుంటున్నాను. మనం కేవలం తరగతి గదిలో పాఠాలు చెప్పే బోధకులం మాత్రమే కాదు, మనం జ్ఞానాన్ని సృష్టించే 'పరిశోధకులం' కావాలి. విద్యా రంగంలో మార్పులు వేగంగా వస్తున్నాయి. మనం అప్డేట్ అవ్వకపోతే అవుట్డేట్ అయిపోతాము. అందుకే, ప్రతి అధ్యాపకుడు కనీసం ఒక చిన్న అంశం పైనైనా పరిశోధన చేయాలని నేను కోరుకుంటున్నాను. మన సబ్జెక్టులో మనం లోతుగా వెళ్ళినప్పుడే, విద్యార్థులకు మనం అద్భుతమైన జ్ఞానాన్ని అందించగలం.

**కళాశాల మద్దతు మన అదృష్టం:** మన చైర్మన్ చెప్పినట్లు, మన శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన 'రీసెర్చ్ సెంటర్' అందుబాటులో ఉంది. బయట ఎక్కడో వెతుక్కోవాల్సిన అవసరం లేదు. మేనేజ్మెంట్ మనకు పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తోంది. ఈ అవకాశాన్ని మనం వదులుకోకూడదు. పరిశోధన చేయాలనుకునే ప్రతి అధ్యాపకుడికి నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది. మనం కలిసి మన కళాశాలను ఒక గొప్ప విద్యా కేంద్రంగానే కాకుండా, ఒక అత్యున్నత పరిశోధనా కేంద్రంగా కూడా తీర్చిదిద్దుదాం. నా ఈ విజయ ప్రయాణంలో నాకు వెన్నుముకగా నిలిచిన మా నాన్నగారికి ప్రతి అడుగులో నాకు చేదోడు వాదోడుగా ఉంటూ, తను కూడా కష్టపడుతూ నన్ను ప్రోత్సహించిన నా అర్ధాంగి ప్రగతికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అలాగే చైతన్య కళాశాల యాజమాన్యానికి, నా విభాగానికి, ముఖ్యంగా నన్ను అభినందించడానికి ఇక్కడికి వచ్చిన నా ఎంబీఏ పూర్వ విద్యార్థులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.చివరగా ఒక్క మాట.. గమ్యం చేరిన తర్వాత వచ్చే ఆనందం కంటే, ఆ గమ్యం వైపు మనం సాగించే ప్రయాణం మనల్ని గొప్పగా మలుస్తుంది. నేటితో నా ప్రయాణం ముగియలేదు, ఈ 'డాక్టర్' అనే బిరుదుతో నా బాధ్యత మరింత పెరిగింది. మీ అందరి సహకారంతో మన కళాశాలను మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తానని ప్రామిస్ చేస్తున్నాను అని తెలిపారు. ఈ వేడుకలో ముఖ్యంగా కళాశాల పూర్వ విద్యార్థులు అయినటువంటి జావేద్, నదీమ్, వినయ్ కూడా కార్యక్రమంలో పాల్గొని వాటి ప్రియమైన డైరెక్టర్ గారికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం చివరిలో వందన సమర్పణతో అత్యంత వైభవంగా ముగిసింది.



# బల్దేవ్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు భరోసా

### విద్యార్థుల భవిష్యత్తుకు అండగా బల్దేవ్ ఫౌండేషన్ ఉంటుందన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరిక్షలో మంచి ఉత్తీర్ణత సాధించిన ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి ఉన్నత చదువులకు అండగా ఉంటామన్నా బల్దేవ్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్



**మేడ్చల్ జిల్లా కీసర :** కీసర మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు అండగా నిలుస్తామని బల్దేవ్ ఫౌండేషన్ భరోసా కల్పించింది. చదువు లో రానిస్తు ఆర్థికంగా ఇబ్బందిలు కలిగిన పేద విద్యార్థులకు అండగా నిలుస్తుందని బల్దేవ్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ అన్నారు. ఈ మేరకు పదవ తరగతి పరిక్షలో మంచి ఉత్తీర్ణత సాధించిన ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి ఉన్నత చదువులకు అండగా ఉంటామని పాఠశాల హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.బల్దేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరంగా ఉండే విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చదువు దూరం కావద్దు అనే సంకల్పంతో బల్దేవ్ ఫౌండేషన్ ఉందని, చదువుతోనే ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందని గోవర్ధన్ రెడ్డి అన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి మాట్లాడుతూ యువకులు ఫౌండేషన్ లా ద్వారా ఇతర మార్గాల ద్వారా ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు సహాయం చేయాలని ఉద్దేశంతో ముందుకు రావడం చాలా ఆదర్శనీయమని బల్దేవ్ యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బల్దేవ్ ఫౌండేషన్ జెనరల్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి,కోశాధికారి సందీప్ పటేల్, సభ్యులు భాను ముదిరాజ్, మణికంఠ గౌడ్, శ్రావణ్ రెడ్డి, తేజ గౌడ్, ప్రిన్సిపల్ రామ్ రెడ్డి,ా.జు.ు. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# దిక్కుతోచని శనగ, మక్కరైతులు

జిల్లాలో శనగ, మక్క రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు పండించినా కొనుగోలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడ్డికి పావుసేరు అన్నట్లుగా ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోంది. అయితే ఈ సమస్యలపై అధికారుల నుంచి స్పష్టమైన హామీలు రావడం లేదు. శనగ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ఉన్నతాధికారులకు నివేదికను అందజేశామని మార్క్ఫెడ్ డీఎం శశిధర్ అన్నారు. ఎన్సీసీ వారి నుంచి అనుమతులు రాగానే కేంద్రాలు ఏర్పాటు చేసి శనగలు కొనుగోలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే మద్దతు ధర రూ.5,875 లభిస్తుందనే ఆశతో ఎదురుచూస్తున్న రైతులకు నిరాశ తప్పడంలేదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో గత్యంతరం లేక పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు, కుటుంబ అవసరాల కోసం దళారులకు రూ.4,900 నుంచి రూ.5,300 వరకు విక్రయించి నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనగ పంట సాగు చేయడానికి పెట్టుబడి ఖర్చు ఎక్కువ కావడం, వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోవడంతో దిగుబడి తక్కువగా వచ్చి సుమారు ఎకరానికి రూ.5,600 ఖర్చయినట్లు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధర లేక నష్టపోతున్నామని వాపోతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్లో వ్యాపారులు తక్కువ ధర అంటే రూ.5,100లకే అడుగుతున్నారు.

# జాతీయస్థాయి నుండి గ్రామస్థాయి వరకు అన్ని విభాగాలలో మహిళలు భాగస్వాములు కావాలి,





**గ్రామ, పట్టణ సర్వతో ముఖాభివృద్ధికి సర్పంచులు, కౌన్సిలర్లు పనిచేయాలి.**
**గ్రామ సభలు నిర్వహించి నిధులను ఖర్చు చేయాలి.**
**ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి.**
**దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చడానికి కృషి చేయాలి.**
**99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**
**అంకితభావంతో పనిచేసి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలి**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

మహబూబాబాద్, మార్చి 12(నంది పత్రిక):గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు మహిళా, శిశు సంక్షేమ, సెర్ప్, వైద్య, ఆరోగ్య, విద్యా, సంక్షేమ శాఖలు, పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్, రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్, యువజన, క్రీడా శాఖలపై శిక్షణ తరగతులు నిర్వహించగా మహిళా, శిశు సంక్షేమం, వైద్యంపై శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు. జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు 12 శాఖలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలన్నారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటితో భావించుకోవాలని, ప్రజా ప్రతినిధులు స్వార్థం కోసం పనిచేయకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, పూర్తిస్థాయిలో సేవలు అందించినప్పుడే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందన్నారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 6 వందల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు కేటాయించిందని, మరో 12 వందల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయని, ఆ నిధులను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఒక వెయ్యి మూడు కోట్ల రూపాయలను కేటాయించిందని, ఆనాడు చేసిన పనులకు కొంత మేరకు బిల్లులు చెల్లించగా, ఇటీవల సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినప్పటికీ నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులను దృష్టిలో ఉంచుకొని సర్పంచులకు, పురపాలక కౌన్సిలర్లకు 12 శాఖలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేశామని, శిక్షణలో అవగాహన చేసుకున్న ప్రజాప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తించడానికి తొమ్మిది రకాల అంశాలను పొందుపరచిందని, వాటిని అవగాహన చేసుకుని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందడానికి కృషి చేయాలన్నారు. ఉత్తమ గ్రామపంచాయతీ కోటి రూపాయలు, మరో రెండు గ్రామ పంచాయతీలకు అదనంగా నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందని వివరించారు. మారుమూల గ్రామాలు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. శిక్షణ శిబిరానికి గైర్హాజరైన వారికి వారి యొక్క వివరాలు తెలుసుకొని మళ్ళీ తరగతులు నిర్వహించాలని, కలెక్టర్ కు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచుల పాత్ర కీలకం, ప్రభుత్వ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా చొరవ చూపాలి. శిక్షణలో నేర్చుకున్న ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవంతం చేయడం కోసం పక్కా ప్రణాళికతో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎం.ఎల్.సి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన గ్రామపంచాయతీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ వైస్ చైర్మన్లను ఉద్దేశించి ప్రసంగించి గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలపై సూచనలు, సలహాలు అందించారు.అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన వారికి శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు సవివరంగా అభివృద్ధిపై తీసుకోవలసిన పనుల గురించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు, రెవిన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, వైస్ చైర్మెన్ సూర్నపు సోమయ్య, జెడ్పిసిఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా అధికారులు, మునిసిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.






## ఎంపీపీఎస్ గుర్రాలబావి కంటైనర్ పాఠశాలను ప్రారంభించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క...

**విద్య మనిషి జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం, ఇది చీకటి నుండి వెలుగులోకి నడిపిస్తుంది:మంత్రి సీతక్క..**



ములుగు జిల్లా బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక) ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని గుర్రాలబావిలోని ఎంపీపీస్ గుర్రాల బావి కంటైనర్ పాఠశాలను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, శ్రీ శిశు సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క అనంతరం మాట్లాడుతూ విద్య మనిషి జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం, ఇది చీకటి నుండి వెలుగులోకి నడిపిస్తుందని అడవిలో జీవిస్తున్న గిరిజన వాసులు కూడా ఉన్నతమైన విద్యను అభ్యాసం చేయాలని సంకల్పంతో 15 లక్షల రూపాయల నిధులతో పాఠశాల భవనం ఏర్పాటు చేశామన్నారు.విద్య లోపం అనేది సమాజంలో ఒక పెద్ద సమస్య.విద్య లోపానికి కారణాలు పేదరికం. విద్య అందుబాటులో మరియు అవగాహన లేవకపోవడం. ప్రభుత్వం మరియు ప్రజల సహకారంతో విద్య లోపాన్ని లేకుండా చేయుటకు ఎంతటి కృషి నైన చేస్తానని తెలిపారు. పాఠశాల ప్రారంభోత్సవం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ములుగు గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు & మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, ఆత్మ చైర్మన్ కర్ల అరుణ,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా మండల గ్రామ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు...



## జూనైద్ ఖాన్ కుటుంబానికి అండగా ఉంటా: యువనేత కుంజా సూర్య



ములుగు జిల్లా బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక ) ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన మసీదు పెద్ద మొల్ సాహెబ్ గారి ఏకైక కుమారుడు జూనైద్ ఖాన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసి రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి, నియోజకవర్గ యువనేత కుంజా సూర్య గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న జూనైద్ ఖాన్ ప్రతిరోజులాగే కళాశాల సమయం ముగిసిన అనంతరం ఇంటికి తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిసింది. ఈ సందర్భంగా కుంజా సూర్య మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, అన్ని వేళలా తాను మరియు పార్టీ తరఫున కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల మరియు గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అత్యంత పవిత్రమైనది రంజాన్ మాసం




**శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు**
**అల్లా ఆశీస్సులతో ముస్లింలందరూ సుఖసంతోషాలతో జీవించాలి**
**జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**

భీమవరం: బ్యూరో చీప్ మార్చి 12, నంది పత్రిక ప్రతి ఒక్క ముస్లిం భక్తి, శ్రద్ధలతో ఆత్మను, శరీరాన్ని శుద్ధి చేసుకుంటూ, పేద ప్రజలకు దానధర్మాలను అవలంబించడం పవిత్ర రంజాన్ మాసం ప్రతీక అని భీమవరం శాసన సభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు అన్నారు.

రంజాన్ మాసాన్ని పరిష్కరించుకుని గురువారం జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భీమవరం యల్.హెచ్.టౌన్ హాల్ నందు నిర్వహించిన "ఇఫ్తార్ విందు" కార్యక్రమంలో భీమవరం శాసనసభ్యులు మరియు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రమైనది రంజాన్ మాసం అని, కఠినమైన ఉపవాస దీక్షతో శరీరాన్ని, ఆత్మని శుద్ధి చేసుకోవడంతో పాటు, పేదలకు సహాయంగా దానధర్మాలను చేయడం రంజాన్ మాసం విశిష్టత అన్నారు. ప్రతి ఒక్క ముస్లింకు మంచి జరగాలని, విద్యా, వ్యాపారం, ఉపాధిలో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని ముస్లింలు అందరికీ రంజాన్ పర్వదినాలు సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలను శాసనసభ్యులు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నెలరోజులు దీక్షలో పవిత్ర రంజాన్ మాసాన్ని ఆచరించడం జరుగుతుందని, అల్లా ఆశీస్సులతో ముస్లింలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నానన్నారు. భారతదేశంలో హిందూ, ముస్లిం సత్సంబంధాలతో మెలుగుతున్నారని, ఎల్లప్పుడు ఇలాగే కలిసి ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు స్వీయనియంత్రణతో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఉపవాస దీక్షను కొనసాగిస్తారన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని, వ్యాపారాలు మంచిగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. మైనార్టీల విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని వివిధ ఉద్యోగాలలో స్థిరపడాలన్నారు. ఉద్యోగులుగా కొనసాగుతున్న ముస్లింలు మంచి సేవలను అందించాలని సూచించారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్క ముస్లిం తోడ్పాటు నందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా మైనార్టీ కార్పొరేషన్ అధికారి కే.ఎస్ ప్రభాకర్ రావు, సూపరింటెండెంట్ శేషుమూర్తి, ముస్లిం మైనార్టీస్ కార్పొరేషన్ డైరెక్టర్ షబీనా బేగం, ముస్లిం పెద్దలు ఎండి నౌషద్, జాకీర్, ఖలీల్, కరీముల్లా భాషా, ఎస్.నసీమా బేగం, షేక్ రబ్బాని ఆజాహాద్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు








## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క



ములుగు జిల్లా బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక ) ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో ఇటీవల మృతి చెందిన ఇద్దరి కుటుంబాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పరామర్శించారు.ఏటూరునాగారం మండలానికి చెందిన ఎస్కే ముజామిల్ గారి తల్లి గౌసియా బేగం ఇటీవల మృతి చెందగా, అలాగే వీరపూర్ గ్రామానికి చెందిన సోలం సురేష్ గారి తండ్రి సోలమ్ లక్ష్మయ్య కూడా ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ఆమె ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలి.





**గ్రామ సభలు నిర్వహించి నిధులను ఖర్చు చేయాలి.**

**ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి.**

**దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చడానికి కృషి చేయాలి.**

**గ్రామ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించాలి.**

**99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో మార్చి, 12 ( నంది పత్రిక ) గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామం లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు మహిళా, శిశు సంక్షేమ, సెర్ప్, వైద్య ఆరోగ్య, విద్యా మరియు సంక్షేమ శాఖలు, పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్ రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్, యువజన మరియు క్రీడా శాఖల పై శిక్షణ తరగతులు నిర్వహించగా మహిళా, శిశు సంక్షేమం, వైద్యం పై శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ప్రారంభించారు.జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు 12 శాఖలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మధ్యాహ్నం మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలే గ్రామాలను గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటిలో భావించుకోవాలని, ప్రజా ప్రతినిధులు స్వార్థం కోసం పనిచేయకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, పూర్తిస్థాయిలో సేవలు అందించినప్పుడే ప్రజల గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 6 వందల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు కేటాయించిందని, మరో 12 వందల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయని ఆ నిధులను తీసుకోరావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఒక వెయ్యి మూడు కోట్ల రూపాయలను కేటాయించిందని, ఆనాడు చేసిన పనులకు కొంత మేరకు బిల్లులు చెల్లించగా ప్రస్తుతం 50 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఇటీవల సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినప్పటికీ నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 దృష్టిలో ఉంచుకొని సర్పంచులకు, పురపాలక కౌన్సిలర్లకు 12 శాఖలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేశామని, శిక్షణలో అవగాహన చేసుకున్న ప్రజాప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తించడానికి తొమ్మిది రకాల అంశాలను పొందుపరచిందని, వాటిని అవగాహన చేసుకుని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్తమ గ్రామపంచాయతీ కోటి రూపాయలు, మరో రెండు గ్రామపంచాయతీలకు అదనంగా నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందని వివరించారు. మారుమూల గ్రామాలు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీతక్క తెలిపారు.

# కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం.

**గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి.**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్.**

ములుగు జిల్లా బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక) కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని, ములుగు జిల్లా వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బీసీ మర్రిగూడెం పంచాయతీ లో సిమెంట్ రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు కాగా, రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. బీసీ మర్రిగూడెం పంచాయతీ లో బొల్లె నరసింహారావు, ఇంటి వద్ద నుండి,బొల్లె సీతమ్మ ఇంటి వరకు సి.సి రోడ్డు నిర్మాణం కొరకు , జి. పి ఉప సర్పంచ్, బొల్లె వెంకటేశ్వర్లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ అధ్యక్షులు , చిడెంశివ, సీనియర్ నాయకులు బాలసాని వేణు, వార్డు సభ్యులు తాటి నాగేశ్వరావు, బద్ది ఉష, కాంట్రాక్టర్ బాలసాని మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బట్టి మల్లయ్య, గగూరి రమేష్, అంగాల, వెంకటరత్నం,ఝాన్సీ,గుండమల్ల కిరణ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల ఆశ్రమం ఉన్నత పాఠశాలలో ఘనంగా శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం.

**శ్రీ సరస్వతి దేవి విగ్రహాదాతకు పరువురి అభినందనలు.**



ములుగు జిల్లా బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక ) ములుగు జిల్లా మండల కేంద్రమైన వెంకటాపురం లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం శ్రీ సరస్వతి దేవి విగ్రహాన్ని అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాత పాఠశాల వార్డెన్, పి.డి వీ టీవీ రమణారావు విగ్రహ దాతగా, తన పేరు చిరకాలం ఉండే విధంగా ఘనంగా విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేశారు. గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 200 కిలోల బరువు ఉండే సరస్వతి దేవి విగ్రహాన్ని, ఉపాధ్యాయుల బృందం, పాఠశాల సిబ్బంది విగ్రహాన్ని వేద పండితుల మంత్రోత్సర్ల మధ్య ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీడీఏ ఎటురు నాగారం డిప్యూటీ డైరెక్టర్ జీ.డి జనార్దన్ రావు ను ఆహ్వానించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి సత్యనారాయణ, లక్ష్మీ నగరం గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్. ఎం, రవీందర్, వార్డన్ కుమారస్వామి,, చిరుతపల్లి ఆశ్రమం పాఠశాల హెచ్ఎం వార్డెన్లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన గిరిజన బాలికల ఆశ్రమం ఉన్నత పాఠశాల సరస్వతి నిలయంలో, ఘనంగా శ్రీ సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల, విగ్రహ దాత డిప్యూటీ వార్డెన్ వీ టీవీ రమణారావును, పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీపీఎస్ గుర్రాలబావి కంటైనర్ పాఠశాలను ప్రారంభించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క...

**విద్య మనిషి జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం, ఇది చీకటి నుండి వెలుగులోకి నడిపిస్తుంది:మంత్రి సీతక్క...**



ములుగు జిల్లా బ్యూరో మార్చి 12 ( నంది పత్రిక) ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని గుర్రాలబావిలోని ఎంపీపీస్ గుర్రాల బావి కంటైనర్ పాఠశాలను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, శ్రీ శిశు సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క అనంతరం మాట్లాడుతూ విద్య మనిషి జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం, ఇది చీకటి నుండి వెలుగులోకి నడిపిస్తుందని అడవిలో జీవిస్తున్న గిరిజన వాసులు కూడా ఉన్నతమైన విద్యను అభ్యాసం చేయాలని సంకల్పంతో 15 లక్షల రూపాయల నిధులతో పాఠశాల భవనం ఏర్పాటు చేశామన్నారు.విద్య లోపం అనేది సమాజంలో ఒక పెద్ద సమస్య.విద్య లోపానికి కారణాలు పేదరికం. విద్య అందుబాటులో మరియు అవగాహన లేవకపోవడం. ప్రభుత్వం మరియు ప్రజల సహకారంతో విద్య లోపాన్ని లేకుండా చేయుటకు ఎంతటి కృషి నైన చేస్తానని తెలిపారు. పాఠశాల ప్రారంభోత్సవం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు.బిఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ములుగు గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు & మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, ఆత్మ చైర్మన్ కర్ల అరుణ,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా మండల గ్రామ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# ఈ యుద్ధాల వల్ల 'లాభాలు' ఎవరికి?

ఏ సమాజంలో అయినా సరుకుల ఉత్పత్తి ప్రధానంగా రెండు శాఖల్లో జరుగుతుంది. ఒకటి: సరుకుల్ని తయారు చేయించడానికి అవసరమైన ఉత్పత్తి సాధనాల శాఖ. యంత్రాలూ, ముడిపదార్థాలూ వగైరాలు ఈ శాఖలో తయారయ్యే సరుకులు. ఇంకో శాఖలో, తిండీ, బట్టా, నివాసమూ, వైద్యమూ, విద్యా వంటి పోషణకి కావలిసిన సరుకులు తయారవుతాయి. పెట్టుబడిదారీ సమాజంలో, అటు ఉత్పత్తి సాధనాలుగా గానీ, ఇటు పోషణ వస్తువులుగా గానీ పనికిరాని ఉత్పత్తి ఒకటి జరుగుతుంది. అదే ఆయుధాల ఉత్పత్తి. వీటిని తయారు చేసేది ఎందుకంటే: ఒక వర్గం ఇంకో వర్గాన్ని అణచి వుంచడానికో; ఒక దేశ ప్రభుత్వం ఇంకో దేశ ప్రభుత్వాన్ని తన చెప్పుచేతల్లో వుంచుకోడానికో! ఇప్పుడు అమెరికాఇజ్రాయిల్ దేశాలు సాగిస్తున్న దురాక్రమణ యుద్ధం తక్షణ లక్ష్యం ఇరాన్ మీద ఆధిపత్యం! ఆ ఆధిపత్యం వల్ల, ఇరాన్‌లో అపారంగా దొరికే 'చమురు' అనే సరుకుతో పాటు, జింకూ, రాగీ, ఇనుమూ, బంగారమూ, బొగ్గూ, లిథియం వంటి విలువైన ఖనిజాల్నీ, లోహాల్నీ లాగేసుకోవడానికి. ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే, తరచుగా రెండు దేశాల మధ్య గానీ, రెండు కూటముల మధ్య గానీ యుద్ధాలు జరిగితే లాభపడేది, యుద్ధ సామాగ్రిని సరుకులుగా తయారు చేయించే పెట్టుబడిదారులే. ఆయుధాల్ని తయారుచేయించేది ప్రైవేటు పెట్టుబడిదారులే కాదు, ప్రభుత్వమే ఒక పెట్టుబడిదారుగా ఆ పని చేయిస్తుంది. ఇప్పుడు జరుగుతున్న యుద్ధంలో, వందల, వేల సంఖ్యలో ఆయుధాలు ఖర్చయిపోతూ, ఆయుధాల కొరత ఏర్పడుతూ వుంది అని వార్తలు. అందుకే ఇటీవల అతి పెద్ద ఆయుధ కంపెనీల వాళ్ళని, అమెరికా రక్షణ శాఖ పిలిపించి, గతంలో కంటే 34 రెట్ల ఆర్డర్లు ఇచ్చిందని రాయటర్ వార్తా సంస్థ తెలిపింది. అంతేకాదు, ఇవ్వాళే, 660 మిలియన్ల డాలర్ల విలువగలిగిన 27,000 బాంబులను ఇజ్రాయిల్‌కి అమ్మడానికి అమెరికా నిర్ణయించింది. ఆయుధ తయారీ కంపెనీలలో, అమెరికాలో వున్న అధికారప్రతిపక్ష పార్టీల నాయకులకూ, వాళ్ళ భార్యలకూ, పెద్ద మొత్తంలో షేర్లు వున్నాయి! ఇరాన్ మీద అమెరికాఇజ్రాయిళ్ళు యుద్ధం ప్రారంభించడానికి రెండు రోజుల ముందు, అంటే ఫిబ్రవరి 26న, ఏయే దేశాలకు అమెరికా ఆయుధాల్ని ఎన్ని అమ్మిందో, ఎన్ని ఇంకా సప్లై చెయ్యాల్సివుందో, ఆ వివరాలన్నీ అమెరికా విదేశాంగ వెబ్‌సైట్‌లో ఇచ్చారు. ఫిబ్రవరి 6వ తేదీన జారీ అయిన ఉత్తర్వుల ప్రకారం, దాదాపు 40 దేశాలకు ఏ రకమైన, ఎంత శక్తివంతమైన, ఎన్ని శాల్తీలు, ఎప్పటికల్లా కావాలో, అన్ని వివరాలూ వున్నాయి. ఆ 40 దేశాల్లో, ఇప్పుడు ఇరాన్ చుట్టూ వున్న, అమెరికా అనుకూల దేశాలు కూడా వున్నాయి. సౌదీ అరేబియా, కువైట్, లెబనాన్, బహ్రెన్, యునైటెడ్ అరబ్ ఎమిరైట్స్, ఖతర్ వగైరా! అంటే, ఆ దేశాలు అమెరికా నించీ కోట్ల కోట్ల డాలర్లు ఖర్చుపెట్టి ఆయుధాలని కొని తీరాలన్నమాట! అంత డబ్బు ఎక్కణ్ణించీ వస్తుంది? శ్రామిక జనాలనించీ, వారి యజమానులు శ్రమ దోపిడీ ద్వారా లాగిన, కోట్ల కోట్ల అదనపు విలువ నించీ! కనీసం, విద్య, వైద్యం, ఉద్యోగాలూ వంటి వాటిమీద ఖర్చుపెట్టడం అన్నా కాదు. పరాయి దేశం మీదకి సైనికుల్ని పంపి, అక్కడి ప్రజల్నీ, సైనికుల్నీ వీళ్ళూ; ఇక్కడి ప్రజల్నీ, సైనికుల్నీ అవతలి దేశమూ చంపుకోవడాలే కదా? ఒకరి రక్తాన్ని ఇంకోరు కళ్ళ చూడడమే గదా? ఈ దారుణ పరిస్థితుల్ని, సాహిర్ లూధ్వియాన్వీ అనే ఒక కమ్యూనిస్టు భావాలు గల ఉర్దూ కవి, 1965లో, 'ఓ మంచి మనుషులారా' అనే ఒక యుద్ధ వ్యతిరేక గీతంలో ఇలా అంటాడు: "మన రక్తమై ఉండొచ్చు/ లేదా పరుల రక్తమై ఉండొచ్చు/ చివరికి అది మానవ జాతి రక్తమే/ యుద్ధం తూర్పులో జరిగినా/ లేదా పడమట జరిగినా/ చివరికి అది ప్రపంచ శాంతి రక్తమే/ బాంబులు ఇళ్లపై పడినా/ లేదా సరిహద్దులపై పడినా/ సృష్టి ఆత్మ గాయపడుతుంది/ మన పొలాలు కాలిపోయినా/ లేదా ఇతరులవి కాలిపోయినా/ జీవితం ఆకలితో తల్లడిల్లుతుంది/ ట్యాంకులు ముందుకు వెళ్లినా/ లేదా వెనక్కి తగ్గినా/ భూమి గర్భం బంజరమవుతుంది/ విజయోత్సవం జరిగినా/ లేదా ఓటమి దుఃఖం వచ్చినా/ జీవితం మృతదేహాలపై ఏడుస్తుంది/ యుద్ధం తానే ఒక సమస్య/ అది సమస్యలకు పరిష్కారం ఎలా ఇస్తుంది?" **ఇలా మాత్రమే చెప్పి ఊరుకోక, ఒక పోరాటమార్గం కూడా చూపుతున్నాడు కవి సాహిర్:** "అందుకే ఓ మంచి మనుషులారా/ రండి, ఈ దురదృష్ట ప్రపంచంలో/ ఆలోచనల వెలుగును వ్యాప్తి చేద్దాం/ శాంతికి బలం ఇచ్చే/ అలాంటి పోరాటాలను ప్రారంభిద్దాం/ మరణాన్ని పండించే రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం/ పేదరికానికీ, బానిసత్వానికీ వ్యతిరేకంగా పోరాటం/ తప్పుదారి పట్టిన నాయకత్వానికి వ్యతిరేకంగా పోరాటం/ పెట్టుబడిదారీ ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం/ యుద్ధాల తత్వానికి వ్యతిరేకంగా పోరాటం/ శాంతియుత జీవితం కోసం శాంతి!"

మరి మనం చెయ్యవలిసింది, సాహిర్ చెప్పినట్టు, పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడడమే. దానికి మొదటి అడుగు,

లాభాల కోసం ఆ విధానం ఎంత దుర్మార్గానికీ, నీచత్వానికీ ఒడిగడుతుందో తెలుసుకోవాలి. దాని దుర్గుణాన్ని ఒక కార్మిక నాయకుడు ఎంత బాగా చెప్పాడో, మార్క్సు తన రచన 'పెట్టుబడి'లో, ఇలా ప్రస్తావిస్తాడు. "ఓజ్జే అన్నట్టు 'డబ్బు అనేది, పుట్టుకతో ఒక చెంపమీద రక్తపు మరకతో జన్మిస్తే; పెట్టుబడి అనేది నఖశిఖ పర్యంతం ప్రతీ రోమకూపం నించీ రక్తమూ మురికీ కారుతూ జన్మిస్తుంది... తగినంత లాభం ఉంటే, పెట్టుబడి చాలా ధైర్యం గలది. నిశ్చయమైన 10శాతం లాభం వుంటే అది ఎక్కడైనా వ్యాపారం చేస్తుంది. నిశ్చయమైన 20శాతం లాభం దానికి ఉబలాటాన్ని కలిగిస్తుంది. 50శాతం లాభం సాహ సాన్ని కలిగిస్తుంది. 100శాతం

లాభం ఉంటే అది మానవీయ నియమాలన్నిటినీ కాలరాయడానికి సిద్ధపడుతుంది 300శాతం లాభం ఉంటే అది ఏ నేరం చేయడానికీ సంకోచించదు. ఏ ప్రమాదావకాశానికీ వెనుదీయదు, దాని యజమానికి ఉరిశిక్ష పడే అవకాశానికి కూడా."

# ధాన్యం ఎగుమతి,దిగుమతులను సమీక్షించాలి !

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలతో ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయాయి. ఓ రకంగా ఇది మనం సంక్షోభాన్ని సరిదిద్దుకునే సమయంగా భావించాలి. ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నా భారత్ ఈ దశలో వీటిపై పునరాలోచన చేయాలి. దేశీయంగా పప్పు ధాన్యాలు, నూనె ధాన్యాలు విపరీతరంగా పండుతున్నా, రైతులకు కనీస మద్దతు ధరలు చెల్లించడం లేదు. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేయడం లేదు. తెలంగాణలో శనగ, మక్కజొన్నలకు డిమాండ్ లేకుండా పోయింది. శనగ కొనుగోళ్లపై స్పష్టత కరవైంది. రైతులు సాగుచేసిన శనగ పంటకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ పంటను నిల్వ ఉంచుకున్న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఈ దశలో దేశీయంగా ఆయా రాష్ట్రాల్లో పండుతున్న పంటలను కొనుగోలుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, ప్రజలకు సరసమైన ధరల్లో అందించాలి. అదేవిధంగా దిగుమతులపై పూర్తి ఆంక్షలు విధించాలి. నూనెలు, పప్పులను దిగుమతి చేసుకోవడం తక్షణం ఆపాలి. గత కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి మూడు పద్దులను అంటే రూ.60 వేల కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని సమాచారం.. ఈ సంవత్సరం అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం బడ్జెట్లో ధరల స్థిరీకరణ కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి కొనాల్సిన కందులు, శనగలు, పెసలు, మొక్కజొన్నలు లాంటి 25 రకాల పంటలను కొనడానికి నిరాకరించింది. దేశంలోని 24 వేల స్థానిక మార్కెట్లు, 125 ప్రత్యేక మార్కెట్ల నిర్వహణను వదిలేయడం సరైనది కాదు. నిజానికి ధాన్యం సేకరణ, తిరిగి ప్రజలకు వాటిని ఆహార ధానా÷-యల రూపంలో చేరవేయడంలో పక్కా ప్రణాళిక లేకుండా పోయింది.ప్రైవేటు వ్యక్తులు కంపెనీలు, మార్కెట్లు పెట్టుకునేందుకు అనుమతించే బిల్లును గత ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుంది. గత రెండు సంవత్సరాలుగా వరి ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, ఉల్లిపాయలు, కోకో లాంటి పంటలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలకు కొనేవారే లేకుండా పోయారు. తక్కువ ధరలకు రైతులు అమ్ముకోవలసి వస్తున్నది. నిజానికి వ్యవసాయ విధానం సక్రమంగా ఉంటే, అనవసరపు దుబారా ఖర్చులు తగ్గించి, దేశీయంగా పంటలను ప్రోత్సహించి, ఉన్న పంటలను కొనుగోలు చేయాలి. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నిత్యాసవరాలు సరఫరా చేసే వ్యవస్థను రూపొందించాలి. దీంతో దేశంలో ఆకలి బాధతలు తగ్గడంతో పాటు, కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. కానీ గొప్పలు చెబుతున్న బిజెపి నేతలు ఒక్కరు కూడా సమగ్ర వ్యవసాయ విధానంపై ఆలోచన చేయడం లేదు. పంటలు పండుతున్నా, సామాన్యులకు ధరలు అందడం లేదు. అలాగే ఇబ్బడి ముబ్బడిగా దిగుమతులు పెంచేస్తున్నారు. ఉన్న వ్యవసాయాన్ని నాశనం చేసే చట్టాలు చేయడం, పార్లమెంట్, అసెంబ్లీల్లో వ్యవసాయ ధరలు లేక రైతులు బాధపడుతున్నారని మొసలి కన్నీరు కార్చడం అలవాటైపోయింది. ఇకపోతే న కిలీ విత్తనాలు కూడా రైతులను నట్టేట ముంచుతున్నాయి. విత్తనాలు అమ్మిన కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు.

# నిజాయితీ చాటుకున్న మట్ట భరత్ గౌడ్

వెల్దండ మండల కేంద్రంలో ఓ వ్యక్తి పర్స్ పోగొట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది. భరత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ జిల్లా ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన ఈడిగ లచ్చ గౌడ్ గురువారం మండల కేంద్రంలో తన పర్సు పోగొట్టుకున్నారు. అందులో రూ.5 వేల రూపాయలు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డు,ఓటర్ గుర్తింపు కార్డులు వున్నాయి.అది మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ కు దొరకగా.. ఆయన వెంటనే తన చరవాణి ద్వారా వాట్సాప్ గ్రూప్ లో సమాచారం అందించారు. బాధితుడు లచ్చ గౌడ్ మండల కేంద్రంలో భరత్ గౌడ్ కు కలసి పర్సును రికవరీ చేసుకున్నాని తెలిపారు.పర్సు అందజేసి నిజాయితీ చాటుకున్న సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పలువురు నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బడక రామకృష్ణ, కోటి, మట్ట శేఖర్, భయ్యా మధు, పుట్ట శివ తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com